ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

కరీంనగర్ fb.com/vaartha

Published from Karimnagar, Warangal, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

28-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 270 పేజీలు: 8+16 వెల: 6.50


దీపావళి తర్వాతే జార్ఖండ్‌లో మోడీ ప్రచారం

మహారాష్ట్రలో కాంగ్రెస్ మూడో జాబితా

5

### ఇక అధికారికంగా

# సదర్ వేడుకలు

### ఆదేశాలు జారీ చేసిన సర్కార్

**సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న సిఎం రేవంత్, స్పీకర్ ప్రసాద్‌కుమార్, మంత్రి పొన్నం, ఎంపి అనిల్‌కుమార్**



ఆదివారం హైదరాబాద్ సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న సిఎం రేవంత్, మంత్రి పొన్నం తదితరులు

**హైదరాబాద్ (ముషీరాబాద్), అక్టోబర్ 27, ప్రభాతవార్త:** ఇకపై ప్రతి ఏటా సదర్ సమ్మేళనం అధికారికంగా నిర్వహిస్తామని స్పష్టం చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈమేరకు అధికారులకు ఆదేశాలిచ్చారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధనక్ ధనకీ >>2



డిజిటల్ అరెస్టులపై

# భయం వద్దు

**మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,అక్టోబరు 27:** డిజిటల్ సెక్యూరిటీకోసం మూడు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాని తెలిపారు. ఆగండి, ఆలోచించండి, చర్య తీసుకోండి అనేవి మూడు ప్రధాన అడుగులని >>2

### కెటిఆర్ బావమరిది ఫాంహౌజ్‌లో పార్టీ!

# పోలీసు దాడి, అరెస్టులు



ఆదివారం హైదరాబాద్‌లోఆందోళన చేస్తున్న బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి తరలిస్తున్న పోలీసులు



శివార్లలో కెటిఆర్ బంధువల ఇళ్ల వద్ద భారీగా మొహరించిన పోలీసులు

**హైదరాబాద్ (నార్సింగి, రాయదుర్గం), అక్టోబర్ 27 ప్రభాతవార్త :** హైదరాబాద్ నగర శివారు శంకర్‌పల్లి మండలం జన్వాడలో గల మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బావమరిది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో శనివారం రాత్రి జరిగిన పార్టీపై స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు దాడులు చేసి పార్టీలో పాల్గొన్న వారిని అరెస్టు చేయడం, దీని తరువాత రాయదుర్గంలోని రాజ్ పాకాల, అతని సోదరుడు శైలేంద్ర ఇంట్లో పోలీసులతో పాటు అబ్కారీ శాఖ నిర్వహించిన దాడులు రాష్ట్రం లో రాజకీయం ప్రకంపనలు రేపాయి. జన్వాడ ఫాం హౌజ్‌లో పోలీసుల దాడుల సమయంలో రాజ్ >>2

జన్వాడ స్థానికుల ఫిర్యాదుతో పోలీసుల దాడులు

21 మంది పురుషులు, 14 మంది మహిళల అరెస్టు

**విజయ్ మద్దూరి అనే వ్యక్తికి కొకైన్ పాజిటివ్**

విదేశీ, స్వదేశీ మద్యం బాటిళ్లు, గేమింగ్ పరికరాలు స్వాధీనం

కెటిఆర్ బావమరుదుల ఇళ్లలో పోలీసులు, అబ్కారీ అధికారుల సోదాలు.. అడ్డుకున్న బిఆర్ఎస్ ఎంఎల్‌లు, ఎంఎల్‌సిల అరెస్టు

**దాడులపై డిజిపికి కెసిఆర్ ఫోన్.. ఇవి మంచి పరిణామాలు కావని హెచ్చరిక**



## 39 మంది కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్ల సస్పెన్షన్

### ఆగని బెటాలియన్ల సిబ్బంది ఆందోళనలు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ స్పెషల్ పోలీసు బెటాలియన్లలో జరుగుతున్న ఆందోళన ల నేపథ్యంలో 39 మంది కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లను సస్పెండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ స్పెషల్ పోలీసు అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. పోలీసుశాఖ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు, >>2

### ప్రశాంతంగా ముగిసిన

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

### 67 శాతం మంది అభ్యర్థులు హాజరు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఈ నెల 21 నుంచి రాష్ట్రంలో ప్రారంభమైన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ఆదివారంతో ప్రశాంతంగా ముగిశాయి. వారం రోజులపాటు సాగిన మెయిన్స్ పరీక్షలకి 67 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ నెల 21న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకి సంబంధించి క్వాలిఫైయింగ్ పరీక్షలో భాగంగా జనరల్ ఇంగ్లీష్ పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు మెయిన్స్ పరీక్షలకి అర్హత సాధించిన 31,383 మందిలో 22,744 మంది హాజరయ్యారు. అర్హత సాధించిన వారిలో 72.40 శాతం క్వాలిఫైయింగ్ పరీక్షకు హాజరు కాగా.. ఈ నెల 22 మంగళవారం నుంచి ప్రారంభమైన సబ్జెక్టుల పరీక్షలకి 67 నుంచి 68 శాతం మాత్రమే అభ్యర్థులు హాజరయ్యారు. ఈ నెల 22న మంగళవారం పేపర్-1 జనరల్ ఎస్సే పరీక్ష జరిగింది, 23న బుధవారం పేపర్-2 హిస్టరీ, కల్చర్ అండ్ జియోగ్రఫీ పరీక్ష, 24న గురువారం పేపర్-3 ఇండియన్ సొసైటీ, కాన్‌స్టిట్యూషన్ అండ్ గవర్నెన్స్ పరీక్ష జరగగా.. 25న శుక్రవారం పేపర్-4 ఎకానమీ అండ్ డెవలప్‌మెంట్ పరీక్ష జరగగా, 26న >>2



### అది రేవ్ పార్టీ కాదు..

## గృహప్రవేశ వేడుక

### రాజకీయంగా ఎదుర్కోలేకే మా బంధువులపై కేసులు

**అది ఫామ్ హౌజ్ కాదు... నా బావమరిది ఇల్లు: కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబరు27:** రాజకీయంగా ఎదుర్కోలేకే తమ బంధువులపై కేసులు పెడుతున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. కుట్రలతో తమ గొంతు నొక్కలేరని పేర్కొన్నారు. జవ్వాడ ఫామ్‌హౌస్ ఘటనపై కెటిఆర్ ఆదివారం రాత్రి తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడారు. మూసీ కుంభకోణం,వందరోజుల్లో అమలుచేస్తామన్న హామీలు, బావమరిదికి ఇచ్చిన అమృత్ కాంట్రాక్టు వ్యవహారంతో పాటు అనేక స్కామ్‌లను బిఆర్ఎస్ బయటపెడుతోందని పేర్కొన్నారు. మా ప్రశ్నలకు రాజకీయంగా సమాధానం చెప్పలేక కుట్రలకు తెరలేపారని, మా ధైర్యాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నారనిఆరోపించారు. ఆరు గ్యారంటీలు అమలు చేయలేక,మా కుటుంబ సభ్యులు,బంధువులపై కేసులు బనాయిస్తున్నారన్నారు. కుట్రలు చేసి మా గొంతు నొక్కాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇదంతా చేస్తున్నట్లు కనిపిపిస్తోందన్నారు. ఉద్యమంలో అడుగుపెట్టిన >>2





MARUTI SUZUKI AUTHORISED DEALERS: TELANGANA STATE: RKS: (NARSINGI) CALL: 9848898488. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. (KOTTAGUDEM) CALL: 9100050937. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 040-67263425. (UPPAL) CALL: 9281105815. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 9100050937, (BANJARA HILLS) CALL: 9100050937, (KUKATPALLY) CALL: 9100050937, (VANASTHALIPURAM) CALL: 9100050937, (GACHIBOWLI) CALL: 9100050937. (KOMPALLY) CALL: 9100050937 RKS: (NARSINGI) CALL: 9848898488. (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Terms and Conditions apply. Terms & Conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offer valid on select variants and in select states only. Accessories and features shown may not be part of the standard fitment. For more details contact your nearest ARENA dealership. Offers/ Savings shown above may change without prior notice. Images used are for illustration purposes only. Appearance of black glass shade on glass is due to lighting effect. *Ex- showroom price of standard L variant with waltz Edition Kit. ***Mileage is as per the test result of Rule 115 of CMVR, 1989. Scratch and Win offers are applicable on select models/ variants.

# బౌద్ధ ధర్మంతోనే సమాజ రుగ్మతలు దూరం

## మహాబోధి బుద్ధ విహార్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు



సికింద్రాబాద్ మహేంద్రహిల్స్ బుద్ధవిహార్‌లో బుద్ధ వంశం గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** సమాజంలోని రుగ్మతలను పారద్రోలడానికి గౌతమ బుద్ధుని బోధనలు ఒకటే శరణ్యమని రాష్ట్ర సాం స్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. గౌతముని బోధనలు ఆచరించడం ద్వారా మానవ జీవితానికి పరిపూర్ణత లభిస్తుందని పేర్కొన్నారు. ఆదివారం కఠిన చీవర దానోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సికిందరా బాద్‌లోని మహాబోధి బుద్ధ విహార్‌ను మంత్రి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్త జీవ రాశుల పట్ల ప్రేమ, కరుణ, అహింస, శాంతి సహనంతో ప్రకృతితో మమేకమై జీవించాలనే మహాబోధి గౌతముని జ్ఞానమార్గం నేటి సమాజానికి ఎంతో అవస మరమని వ్యాఖ్యానించారు. అనివార్య ప్రమాదాల నుంచి ప్రపం చాన్ని రక్షించుకోవాలంటే బుద్ధుడు బోధించిన ప్రేమ, దయలతో కూడిన సందేశాన్ని అనుసరించడం తప్ప వేరే మార్గం లేదని తెలిపారు. బుద్ధుడు చూపిన మార్గాన్ని అనుసరించడం ద్వారా మనం ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకోవడం సాధ్యమవు తుందన్నారు. తెలంగాణవ్యాప్తంగా విలసిల్లిన నాటి బౌద్ధారామాలను పునరుజ్జీ వింపజేస్తూ తెలంగాణ కేంద్రంగా బుద్ధుని బోధనలను ప్రపంచానికి అందించాలనే దృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. వీటితో పాటు బౌద్ధ సంస్కృతి, వారసత్వ పరిరక్షణకు అంకితమైన మహాబోధి బుద్ధ విహార వంటి సంస్థలకు ప్రభుత్వం తన వంతు ప్రోత్సాహకాన్ని అందిస్తుందనీ, ఇందులో భాగంగా బుద్ధవిహార్ ధ్యానమందిర నిర్మాణానికి రూ.2.17 కోట్ల నిధులు కేటాయించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ భిక్షువు హిత్తిక భంటేజీ, మహాబోధి సొసైటీ జనరల్ సెక్రటరీ ఆనంద్ భంటేజీ, మహాబోధి బుద్ధ విహార్ డైరెక్టర్ బుద్ధపాల భంటేజీ, బెంగళూరు ఎంబీఎస్ సెక్రటరీ సుగతనంద తదితరులు పాల్గొన్నారు.

### పంచశీల సూత్రాలు అందరికి ఆచరణీయం

**కంటోన్మెంట్ :** గౌతమ బుద్ధుడు బోధించిన పంచశీల సూ త్రాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు నిచ్చారు. ఆదివారం సికిందరాబాద్ మహేంద్రహిల్స్‌లోని మహా బోధి బుద్ధ విహార్‌లో బౌద్ధ భిక్షువుల కఠిన చివరి దానోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సమస్త జీవరాసుల పట్ల ప్రేమ, కరుణ, అహింస, శాంతి సహనంతో ప్రకృతితో మమేకమై జీవించాలనేదే మహాబోధి గౌతమ బుద్ధుని జ్ఞాన మార్గ మన్నారు. నేటి సమాజానికి ఎంతో అవసర మన్నారు. తెలంగాణ వ్యాప్తంగా విలసిల్లిన బౌద్ధ ఆరామాలను పునర్జీవింపజేస్తూ తెలంగాణ కేంద్రంగా బుద్ధుని బోధ నలను ప్రపంచానికి అందించాలనే దృఢ సంకల్పంతో సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుం దన్నారు. కఠిన చివరి జా నోత్ సవంలో భాగంగా ఆశ్రమంలో బస చేసిన బౌద్ధ భిక్షువులు బయటకు వెళ్తున్నారు. వారికి బట్టలు,వస్త్రాలు, పండ్లు దానం చేశారు. పాలి బాషలో ఉన్న బుద్ధ వంశం గ్రంధాన్ని మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. మహా బోధి బుద్ధ విహార్ అభివృద్ధికి 5 కోట్ల రూపాయలు నిధులు మంజూ రు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐపిఎస్ రిటైర్డ్ అధికారులు అంజనేయ రెడ్డి, శివనాగి రెడ్డి, సీతా రామ్‌రెడ్డి, మహా బోధి సొసైటీ ప్రధాన కార్య దర్శి ఆనంద్ భంటేజీ, బుద్ధవిహార్ డైరెక్టర్ బుద్ధ పాల భం టేజీ, బెంగుళూర్ ఎం.బి.ఎస్ కార్యదర్శి సుగత నంద భంటేజీ, బౌద్ధ బిక్షువులు, ఉపాసికులు పాల్గొన్నారు.

## హెచ్‌సియులో పదేళ్ల తర్వాత చరిత్ర సృష్టించాం

### ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు యాడవల్లి వెంకటస్వామి

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** "హెచ్‌సియులో" 10 సంవత్సరాల తరువాత ఎన్ఎస్‌యుఐ చరిత్ర సృష్టించిందని ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు యాడవల్లి వెంకటస్వామి అన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో మాట్లాడారు. 10 సంవత్సరాల తరువాత హెచ్‌సియు స్పోర్ట్స్ సెక్రటరీగా ఎన్నికైన మానోసిని అభినందించారు. ఎంఎస్ఎఫ్, ఎబిఎ ఎఫ్, ఎన్ఎస్‌యుఐ అలయన్స్‌తో విజయం సాధించామన్నారు. విజ యం సాధించిన మానోసి మంచి ఫుట్‌బాల్ ప్లేయర్ అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి హెచ్‌సియులో ఫుట్‌బాల్ ఆడినప్పుడు మానోసి కెప్టెన్సీలో ఆ డాన్నారు. ఎబివి, ఎస్ఎఫ్ఐ ఆగడాలు మతోన్మాదశక్తులను తట్టుకుని సెక్యులర్ భావాలతో ఎన్ఎస్‌యుఐ విజయం సాధించిందన్నారు. వచ్చే హెచ్‌ఎసియు ఎన్నికల్లో ఎన్ఎస్‌యుఐ అన్ని స్థానాల్లో గెలుస్తామన్నారు. ఎలక్షన్‌లో విజయం సాధించడానికి సహకారం అందించిన అందరికి దన్యవాదాలు తెలిపారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు, పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలుస్తామన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఇంద్రసేన్‌రెడ్డి కన్నుమూత



**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో తీవ్రవిషాదం చోటు చేసుకుంది. ఆపార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేన్‌రెడ్డి(81) కన్ను మూశారు. ఆయనకు భార్య అరుణ, కుమా రుడు డాక్టర్ వెంకటప్రసాద్‌రెడ్డి, కుమార్తె డాక్టర్ అంజన ఉన్నారు. గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన పరి స్థితి విషమించి ఆదివారం మధ్యాహ్నం సోమాజిగూడలోని ఓ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. ఈ విష యాన్ని కుటుంబసభ్యులు ప్రకటించారు. గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన ఇంద్ర సేనారెడ్డికి ఇందిరాగాంధీ కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడిగా ఎన్నికై అనంతరం కాంగ్రెస్ పార్టీలో పలు కీలక పదవులు నిర్వహిస్తూ తుదిశ్వాస వరకు ఆపార్టీలో కొనసాగారు. ఆయన యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా,ఎపి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడుగా, ప్రధాన కార్యదర్శిగా, ఎఐసిసి మెంబర్‌గా, ఎపి స్పోర్ట్స్ కౌన్సిల్ చైర్మన్‌గా, ఎపిఐడిసి చైర్మన్‌గా పలు బాధ్యతలు నిర్వహించారు. కాగా ఇంద్రసేనారెడ్డి మరణవార్త తెలిసిన కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు సంతాపం ప్రకటించారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.ఇంద్రసేనారెడ్డి అంత్యక్రియలు మంగళవారం జూబ్లిహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు ఆయన సోదరుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్.హరినాథ్‌రెడ్డి తెలిపారు. అంతకు ముందు నల్లకుంటలోని ఆయన స్వగృహంలో ఉదయం 8గంటలకు ఆయన భౌతికకాయాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు.అనంతరం అయన అంతిమయాత్ర మహాప్రస్థానం వరకు కొనసాగనుంది.





సమావేశంలో ప్రసంగిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

## పిల్లల్లో బాల్యం నుండే దేశభక్తిని పెంపొందించాలి

### గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

#### భారత్‌వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో దేశభక్తి గీతాల పోటీలు

**హైదరాబాద్ (ముషీరాబాద్), అక్టోబరు 27, ప్రభాతవార్త:** పిల్లలలో చిన్నతనం నుండే దేశభక్తిని పెంపొందించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. ఆదివారం భారత్ వికాస్ పరిషత్, సౌత్ రీజనల్ ఆధ్వర్యంలో దేశభక్తి గీతాల పోటీలు (నేషనల్ గ్రూప్ సాంగ్స్) ముషీరాబాద్‌లోని ఆర్యవైశ్యభవన్‌లో నిర్వహించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై పోటీలను లాంఛనంగా ప్రారంభిం చారు. అనంతరం పోటీలలో బాగా పాడిన కళాకారులకు గవర్నర్ చేతులమీదగా బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ పిల్లలను ప్రోత్సహిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు భారత్ వికాస్ పరిషత్ చేపట్టటం అభినందనీయమని కొనియడారు. విద్యార్థులంతా కూడా మన దేశం పట్ల అభిమానం కలిగి ఉండాలని, మన దేశానికి మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ భావాలు పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జాతీయ దేశభక్తి గీతాల పోటీలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. యువతలో క్రమశిక్షణ, జాతీయ భావజాలం తీసుకు వచ్చేందుకు, మన భారత దేశ సంస్కృతి, జీవన విధానం విద్యార్థులకు తెలియచేయాలనే ఉద్దేశ్యంతో భారత్ వికాస్ పరిషత్ ఈ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. ఈ కార్య క్రమంలో భారత్ వికాస్ పరిషత్ ప్రాంతీయ అధ్యక్షులు సతీష్‌గౌడ్, పురుషోత్తం శాస్త్రి, డి.డి.శర్మ, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ మోసాల అరెస్ట్‌పై ప్రధాని మోడీ మన్ కీ బాత్

### టిజిఎస్ఆర్టీసీ ఎండి సజ్జనార్ ధన్యవాదాలు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త :** మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డిజిటల్ అరెస్ట్‌పై టిజిఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ పోస్ట్ చేసిన వీడియోను పంచుకున్నారు. కర్ణాటక విజయ్‌పూర్‌కు చెందిన సందీప్ పాటిల్ అనే వ్యక్తి నకిలీ పోలీస్ పేరుతో చేస్తున్న సంభాషణ వీడియోను సెప్టెంబర్ 19న సజ్జన్నార్ పోస్ట్ చేశారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగించడంలో భాగంగా చేసిన ఆ ట్వీట్‌ను ఆధారంగా తీసుకుని సందీప్ పాటిల్‌ను హోంశాఖ, పీఎంవో సందీప్ పాటిల్‌ను గుర్తించాయి. మన్ కీ బాత్ కార్యక్రమంలో సంతోష్ పాటిల్ ధైర్యాన్ని ప్రధాని మోదీ మెచ్చుకున్నారు. కాగా, డిజిటల్ అరెస్ట్ మోసాల నియంత్రణకు అవగాహన కలిగించేందుకు ఈ విషయాన్ని ప్రస్తావించిన ప్రధాన మంత్రి మోదీకి సజ్జన్నార్ ధన్యవాదాలు తెలియజేశారు.

## కెటిఆర్ బావమర్ది ఫాంహౌజ్ డ్రగ్స్ పార్టీపై విచారణ జరపాలి

### ఎంపి అనిల్‌యాదవ్, విప్ ఆదిశ్రీనివాస్, అద్దంకి దయాకర్, రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** మాజీ మంత్రి కెటిఆర్ బామ్మర్ది ఫాంహౌజ్ డ్రగ్స్ పార్టీపై లోతుగా విచారణ జరపాలని ఎంపి అనిల్ యా దవ్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలని అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కెటిఆర్ బామ్మర్ది రాజ్ పాకాల తన సొంత ఫాంహౌజ్‌లో డ్రగ్స్, విదేశీ మద్యంతో పార్టీ ఇచ్చారన్నారు. ఇది రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియాను ప్రోత్సహించే విధంగా ఉంద న్నారు. ఈ డ్రగ్స్ పార్టీలో ఎంత పెద్దవాళ్లు ఉన్న వదిలి పెట్టకుండా కఠినం గా శిక్షించాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండి మంచి భవిష్యత్తుతో బాగుపడా లని సిఎం రేవంత్‌రెడ్డి అనేక చర్యలు తీసుకుం టున్నారన్నారు. ఇలాంటి తరుణంలో కెటిఆర్ అండ్ బ్యాచ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ స్టేట్‌గా చేస్తున్నా న్నారు. ఈ విషయంలో యువత ఆలోచించి ఎవరి పక్షాన ఉంటారో నిర్ణయించు కోవాలన్నారు. మరోవైపు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లా డుతూ డ్రగ్స్ కల్చర్‌కు తాను పూర్తిగా వ్యతి రేకమంటూ గతంలో కెటిఆర్ కల్లబొల్లి మాటలు చెప్పారన్నారు. మరి దీనిపై కెటిఆర్ ఏం సమా ధానం చెప్తారని ప్రశ్నించారు. సొంత బామ్మర్ది డ్రగ్స్ వ్యాపారంలో ఉన్నారన్నారు. రేవ్ పార్టీపై స్పందించాలని కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామ రాంమోహన్‌రెడ్డి ప్రశ్నించారు. డ్రగ్స్ పార్టీలో పాల్గొన్న ఒక వ్యక్తికి కొకైన్ డ్రగ్స్ పాజి టివ్‌గా వచ్చిందని, దీనిపై ఎన్‌డిపిఎస్ కేస నమోదు చేశారని, దీనిపై కెటిఆర్ స్పందిం చాల న్నారు. కెటిఆర్ బావమరిది ఫాంహౌజ్‌లో అ సాం ఘిక కార్యక్రమాలు చూస్తే తెలంగాణ సమా జం సిగ్గుపడుతుందని కాంగ్రెస్‌సీనియర్ నేత అద్దంకి దయాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ రా ష్ట్రాన్ని డ్రగ్స్‌ఫ్రీ స్టేట్‌గా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే మాజీమంత్రి బామ్మర్ది ఇలా చే యడం సమాజంలో సిగ్గుచేటుగా ఉందన్నారు.

## బెటాలియన్ కానిస్టేబుళ్ల పనిభారాన్ని పెంచే జిఒ రద్దు చేయాలి

### వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### ప్రభుత్వానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని విజ్ఞప్తి



**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బెటాలియన్ కానిస్టేబుళ్ల పని భారాన్ని పెంచుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. కానిస్టేబుళ్లతోపాటు కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్న న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని తమ్మినేని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. రెండు, మూడు రోజులుగా బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారని తెలిపారు. రికార్డు పర్మిషన్‌కు సంబంధించిన జీవోను తక్షణమే ఉప సంహరించుకోవాలని, పక్క రాష్ట్రాలు అమలుచేస్తున్న విధంగానే ఒకే పోలీస్ విధానం ఉండాలన్నారు. ప్రభుత్వం జారీచేసిన జీవో వల్ల పనిభారం పెరుగుతుందని, ఒత్తిడికి గురవుతున్నారని, నిరంతరాయంగా 26 రోజులు పనిచేయాల్సి వస్తోందని, కుటుంబానికి దాదాపు నెల రోజులు దూరంగా ఉంటున్నామని కానిస్టేబుళ్ల ఆవేదన వ్యక్తం చేస్తు న్నారని తమ్మినేని తెలిపారు. ఇటీవల కాలంలో కొందరు కానిస్టేబుళ్లు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడా జరిగాయని.. వెట్టి చాకిరీ చేస్తున్నా ప్రభుత్వం అదనపు బెనిఫిట్స్ ఇవ్వడం లేదన్నారు. ఉన్న తాధికారులు ఇష్టం వచ్చినట్టు డ్యూటీలు వేయడం, ఇళ్లల్లో పని, వ్యవ సాయ పనులు వంటివి కాని స్టేబుళ్ల దినచర్యగా ఉంటున్నట్టు వార్తలు వస్తున్నాయని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు. వారి పని అక్కడ గౌరవప్రదంగా లేదని, ఒక విధంగా ఆర్డర్లీ వ్యవస్థ కొనసాగు తోందన్నారు. స్పెషల్ బెటాలియన్ పోలీసుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని, సస్పెన్షన్లు రద్దు చేయాలని, అలాగే పోరాడుతున్న కుటుంబాల మీద నిర్బంధం ఆపేయాలని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అమెరికా వీసా కోసం ఫోర్జరీ సర్టిఫికెట్

### చెన్నైలో ఇద్దరు హైదరాబాద్ వాసుల అరెస్టు

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** అమెరికాలో ఉపాధి కోసం వెళ్లేందుకు కావాల్సిన అనుభవం తాలూకు సర్టిఫికేట్లను నకిలీవి సమర్పించినందుకు హైదరాబాద్ కు చెందిన ఓ వ్యక్తిని, ఇతనికి నకిలీ సర్టిఫికేట్‌ను ఇచ్చిన మరో వ్యక్తిని చైన్నై పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు ఇలావున్నాయి. హైదరాబాద్‌కు చెందిన అజయ్ కు మార్ భండారి అనే వ్యక్తి గాం ధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ అండ్ మేనేజ్‌మెంట్ డిప్లమ పూర్తి చేశాడు. అయితే విదేశాల్లో ఉపాధి పొందేం దుకు ఇతనికి తగిన అను భవం లేదు. దీంతో ఇతను హైదరాబాద్‌లోని మారియట్ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో పనిచేసినట్లు నకిలీ సర్టిఫికేట్ సంపాదించాడు. ఈ సర్టిఫికేట్‌ను హైదరా బాద్‌కు చెందిన డ్రీమ్ ఫర్ కన్సల్టన్సీ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ భండారికి ఐదు లక్షల రూపాయలు తీసుకుని ఇచ్చింది. కాగా ఈ నకిలీ సర్టిఫికేట్‌తో భండారి చెన్నైలోని అమెరికా కాన్సులేట్ కార్యాలయంలో అమెరికాలో వీసా కోసం దరఖా స్తు చేసుకున్నాడు. అయితే భండారి సమర్పించిన సర్టిఫికేట్లపై అనుమానం వచ్చిన కాన్సు లేట్ అధికారులు దీనిపై విచారించాలని చెన్నై పోలీసులను కోరింది. దీనిపై రంగంలో దిగిన చైన్నై పోలీసులు భండారి సమర్పించిన సర్టిఫికేట్లలో మారియట్ హోటల్ కు సంబంధించినది నకిలీదని తేలింది. దీంతో భండారితో పాటు నకిలీ సర్టిఫికేట్ ఇచ్చిన డ్రీమ్ ఫర్ కన్సల్టన్సీ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ అధిపతి నందీశ్వర రావును చైన్నై పోలీసులు అరుస్టు చేశారు. ఈ కేసులో నిజామాబాద్ పట్టణంలో సైబెల్ టెక్నాలజీస్ పేరిట ఓ సంస్థను నడుపుతున్న మహేష్ అనే వ్యక్తి హస్తం వుందని తేలడంతో అతని కోసం కూడా గాలిస్తున్నారు.

## ఎప్‌సెట్(బైపిసి) కౌన్సెలింగ్ విద్యార్థులకు నేడు సీట్ల కేటాయింపు

### 10వేల మందికిపైగా వెబ్‌ఆప్షన్లు

### 30లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్‌లో బైపీసీ గ్రూపుకు సంబంధించిన విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా ఎప్‌సెట్-2024లో (బైపీసీ) విభాగంలోని విద్యార్థులకి నేడు(సోమవారం) సీట్ల కేటాయింపు చేయనున్నరు. కౌన్సెలింగ్‌కి సంబంధించిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ఈ నెల 25తో ముగిసింది. ఎప్‌సెట్(బైపీపీ) కౌన్సెలింగ్ ముగిసే సరికి 16,913 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో సుమారు 9000 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరయ్యారు.

ఈ నెల 19 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కాగా... ఈ నెల 21 నుంచి 23 వరకు విద్యార్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయింది. సుమారు 10 వేల మందికి పైగా వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. ఎప్‌సెట్(బైపీపీ) కౌన్సెలింగ్‌లో భాగంగా.. బీఫార్మసీతోపాటు, ఫార్మా డీ, బయోటెక్నాలజీ, బయో మెడికల్ ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో అడ్మిషన్లను చేపట్టనున్నారు. ఈ నెల 21 నుంచే ప్రారంభమైన వెబ్ ఆప్షన్లకి 10వేల మందికి పైగా విద్యార్థులు వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. అన్ని కోర్సుల్లో కలిపి 9531 సీట్ల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియను కొనసాగిస్తున్నారు. నేడు(సోమవారం) మొదటి విడత సీట్ల కేటాయింపు చేయనుండగా.. సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 30 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్‌న చేయాల్సి ఉంటుంది.

రాష్ట్రంలో 212 బీ ఫార్మసీ కాలేజీల్లో 7835 సీట్లు ... 72 ఫార్మా డీ కాలేజీల్లో 1449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. రెండు కాలేజీల్లో 51 బయో మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు.. 4 కాలేజీల్లో 166 బయో టెక్నాలజీ సీట్లతోపాటు ఒక కాలేజీలో 30 ఫార్మాస్యూటికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## ఇంటర్ పరీక్ష ఫీజు పెంపు యోచనను ఉపసంహరించుకోవాలి


### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫీజును పెంచాలనే యోచనను ఇంటర్ బోర్డు విరమించుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ వార్షిక పరీక్షలు వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న నేపథ్యంలో.. వార్షిక పరీక్ష ఫీజును 100 శాతం పెంచాలనే ఆలోచనతో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడాన్ని పునరాలోచించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న రూ. 500 ఫీజును కాస్త రూ. 1500 లేదా రూ. 1400 వరకు పెంచాలనే ఆలోచనతో ఇంటర్ బోర్డు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్టు తెలుస్తోందని.. ఈ ప్రతిపాదనలను ఇంటర్ బోర్డు ఉపసంహారించుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 9 లక్షల మందికిపైగా విద్యార్థులు ఇంటర్ పరీక్షలను రాస్తారని.. ఇప్పుడు పరీక్ష ఫీజు పెంపుతో వారిపై భారం పడనుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్ర భారంగా మారుతుందన్నారు. కాబట్టి ఇంటర్ బోర్డు పరీక్ష ఫీజుల పెంపు ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## షర్మిల తగాదా ఆస్తి కోసం కాదు.. అధికారం కోసం

### చంద్రబాబు కళ్లలో ఆనందం చూడటానికే

### జగన్‌పై పోరాటం: వైసిపి ఎంపి విజయసాయిరెడ్డి





**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తన సోదరుడు మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై ఎంపి విజయసాయిరెడ్డి స్పందించారు. ఈమేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ షర్మిలది ఆస్తితగాదా కాదని ..అధికారం కోసం తగాదా అని అన్నారు. 95శాతం ప్రెస్‌మీట్‌లు జగన్‌ను తిట్టడానికి పెట్టినవేనని చంద్రబాబు కళ్లలో ఆనందం చూడటంకోసమే జగన్‌పై ఆమె పోరాటం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ మరణానికి కారణమైన కాంగ్రెస్, చంద్రబాబుతో షర్మిల చేతులు కలపడం బాధాకరమన్నారు. తండ్రి మరణానికి చంద్రబాబు కారణమని గతంలో అనేకసార్లు షర్మిలా చెప్పలేదా అని ప్రశ్నించారు. జగన్ మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోకూడదని షర్మిలా భావిస్తున్నారని, ఎవరూ ముఖ్యమంత్రి అయినాపర్లేదు..కానీ జగన్ మళ్లీ సిఎం కావద్దని షర్మిల కంకణం కట్టుకున్నారని విజయ సాయిరెడ్డి ఆరోపించారు. శత్రువులకు మేలు చేయడంకోసం.. సొంత అన్నకు అన్యాయం చేసేవాళ్లని ఎవర్నీ చూడలేదని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోవడానికి కారకులు ఎవరో గుండెపై చేయివేసుకుని షర్మిల చెప్పాలన్నారు. చంద్రబాబు ఎజెండాను షర్మిల అమలు చేస్తున్నారని విజయసాయిరెడ్డి విమర్శించారు. టిడిపి నేతలు శంకర్‌రావు, ఎర్రనాయుడు,అశోక్‌గజపతిరాజు, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని ఉపయోగించి చంద్రబాబు జగన్‌ను జైలుకుపంపారని పిసిసి అధ్యక్షురాలిగా ..వైఎస్ తనయగానా..జగన్ చెల్లిగానా ఎలా మాట్లాడుతున్నారో షర్మిల చెప్పాలన్నారు విజయసాయిరెడ్డి ప్రశ్నించారు.

# జనగామలో భారీ అగ్నిప్రమాదం

### ఘటనలో పూర్తిగా దగ్ధమైన రెండు షాపింగ్‌మాల్స్ ఎస్‌ఆర్ బట్టల దుకాణం

### 20 కోట్ల వరకు ఆస్తి నష్టం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని సిద్దపేట రోడ్డులోగల విజయషాపింగ్ మాల్‌లో జరిగిన షార్ట్‌సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదంతో పక్కనే ఉన్న శ్రీలక్ష్మీ షాపింగ్ మాల్‌తోపాటు ఎస్‌ఆర్ బ్రదర్ బట్టలదుకాణం పూర్తిగా దగ్ధమైన సంఘటన ఆదివారం ఉదయం నెలకొంది. సంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం ఉదయం 6.30గంటల సమయంలో విజయ షాపింగ్ మాల్ వద్ద జరిగిన షార్ట్‌సర్క్యూట్ వల్ల విజయ షాపింగ్ మాల్‌లో మంటలు చెలరేగాయి. దీంతో పక్కనే ఉన్న షాపుల యజమానులు సంఘటన స్థలానికి చేరుకుని తేరుకునే లోగానే విజయ షాపింగ్‌మాల్ ఇరుపక్కన గల శ్రీలక్ష్మీ షాపింగ్‌మాల్‌తోపాటు ఎస్‌ఆర్ బ్రదర్ బట్టల దుకాణాలకు మంటలు వ్యాపించాయి. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న జనగామ ఫైర్‌స్టేషన్ సిబ్బంది మంటలు అదుపుచేసే యత్నాలు ఫలించకపోవడంతో మంటలు పూర్తిగా మూడు షాపుల్లో చెలరేగాయి. షాపింగ్‌మాల్స్‌లో ఉండే దుస్తుల వల్ల మంటలను అదుపుచేయలేని పరిస్థితితోపాటు భారీగా మంటలు, పొగ వ్యాపించడంతో ఓపక్క ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి, సీఐ పి.దామోదర్‌రెడ్డి తోపాటు జనగామ, నర్మెట, రఘునాథపల్లి ఎస్ఐలు, పోలీసు సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. జనగామ జిల్లాకేంద్రంలోని షాపింగ్ మాల్స్‌లో మంటలు అదుపులోకి రాకపోవడంతో ఆలేరు, యాదాద్రి భువనగిరి, మోత్కూరు, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్‌లకు చెందిన ఫైర్ ఇంజన్ల తోపాటు సిబ్బంది హుటాహుటిన సంఘటన



స్థలానికి చేరుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తగలబడి పోతున్న షాపింగ్ మాల్స్‌ను ఎట్టకేలకు మంటలను అదుపులోకి తీసుకరావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయినా సాయంత్రం వరకు మంటలు పూర్తిగా ఆర్పేందుకు పోలీసులు, ఫైర్‌స్టేషన్ సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

#### సరైన ప్లానింగ్ లేకపోవడం వల్లే మూడుషాపులు దగ్ధం

జిల్లాకేంద్రంలోని విజయ షాపింగ్‌మాల్‌లో షార్ట్‌సర్క్యూట్‌తో చిన్నచిన్నగా పొగ రావడంతో ఫైర్‌అధికారులు అందుబాటులో లేకపోవడం తోపాటు జనగామలోని ఒకే ఫైర్ వాహనం వల్ల మంటలు అదుపులోకి రాకపోవడంతోపాటు సరైన ప్లానింగ్ లేకపోవడంతోనే మంటలు పక్కనే ఉన్న మరో రెండుషాపులకు వ్యాపించి పూర్తిగా దగ్ధమ య్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు.

#### కోట్ల రూపాయల ఆస్తి బుగ్గిపాలు

జనగామ జిల్లాకేంద్రంలో షార్ట్‌సర్క్యూట్‌తో జరిగిన అగ్నిప్రమాదంలో విజయషాపింగ్‌మాల్, శ్రీలక్ష్మీ షాపింగ్ మాల్‌తో పాటు ఎస్‌ఆర్ బట్టల దుకాణం పూర్తి దగ్ధమయ్యాయి. దసర పండుగకు తీసుకవచ్చిన స్టాక్‌తోపాటు దీపావళికి కూడా కొత్తస్టాక్ తీసుక రావడంతో పెద్దఎత్తున షాపింగ్‌మాల్స్‌లో ఉన్న బట్టలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. సం ఘటనలో సుమారు 20కోట్ల ఆస్తిమేర నష్టం వాటిల్లినట్లు సమాచారం.

#### ఫైర్‌సేఫ్టీ లేకనే ప్రమాదం

#### రేమాండ్ బాబు (డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్)

ఫిక్స్‌డ్ ఫైర్‌స్టేషన్ ఇన్‌స్టాలేషన్స్ లేకపోవడం వారి నిర్లక్ష్యం మూలంగానే ఇంత పెద్ద ప్రమాదం సంభవించింది. ఇది షాపులో ఉంటే చిన్న పొగ రాగానే ప్రమాదాన్ని పసిగట్టి అలారం మోగేదని దీంతో అందరూ అప్రమత్తం అయ్యేవారని తెలి పారు. అసలు షాపింగ్‌మాల్స్‌కు ఎన్‌ఓసీ సర్టిఫి కెట్ లేదు. 50మీటర్ల పరిధిలో ఉన్న షాపు లకు ఎన్‌ఓసీ అవసరంలేదు కానీ ప్రతీ షాపుకు ఫైర్‌సేఫ్టీ అనేది అవసరం ఉంటుంది.

Form No. INC-26

సంస్థకు చెందిన రిజిస్టర్ కార్యాలయం మరో రాష్ట్రానికి మార్పునకు సంబంధించిన వార్తాపత్రిక ప్రకటన

రీజనల్ డైరెక్టర్, కార్పొరేట్ అఫైర్స్, సౌత్ ఈస్ట్ రీజన్, హైదరాబాద్

సబ్ సెక్షన్ (4) ఆఫ్ సెక్షన్ 13 ఆఫ్ ది కంపెనీస్ యాక్ట్, 2013 మరియు క్లాస్ (ఏ) ఆఫ్ సబ్ రూల్ (5) ఆఫ్ రూల్ 30 ఆఫ్ ది కంపెనీస్ (ఇన్ కార్పొరేషన్) రూల్స్, 2014

M/s.SIGMA ADVANCED SYSTEMS PRIVATE LIMITED (CIN-U72200TG1996PTC023096) సంబంధించిన కార్యాలయం: సర్వే నెం.1/1, ప్లాట్ నెం.24/ఏ, హార్డ్‌వేర్ పార్కు, శ్రీశైలం రోడ్, కంచైమరాట్, రావిర్యాల గ్రామం, మహేశ్వరం మండలం, తెలంగాణ, ఇండియా 500005.. పిటీషనర్

ఎక్స్‌ట్రా ఆర్డినరీలో ఆమోదించబడిన ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ మెమోరాండం ఆఫ్& అసోసియేషన్ యొక్క మార్పును ధృవీకరించాలని కోరుతూ కంపెనీ చట్టం, 2013లోని సెక్షన్ 13 ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయాలని కంపెనీ ప్రతిపాదిస్తున్నట్లు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. 'తెలంగాణ రాష్ట్రం' నుంచి 'తమిళనాడు' రాష్ట్రానికి తమ రిజిస్టర్ కార్యాలయాన్ని మార్చడానికి వీలుగా 01.10.2024న జరిగిన సాధారణ సమావేశం జరిగింది.

ఏ వ్యక్తి అయినా కంపెనీ రిజిస్టర్ కార్యాలయం యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా అభిప్రాయాన్ని ప్రభావితం చేయాలనుకుంటే ఎంసీసీ - 21 పోర్టల్‌లో (www.mca.gov.in) పెట్టుబడిదారుల ఫిర్యాదు ఫారమ్‌ను దాఖలు చేయడం ద్వారా లేదా బట్వాడా చేయడానికి లేదా పంపడానికి కారణం కావొచ్చు. రిజిస్టర్ పోస్టు ద్వారా అతని/ ఆమె అభ్యంతరాల మొక్క రిజిస్టర్ పోస్టు ద్వారా అతని / ఆమె ఆసక్తి మొక్క స్వభావం మరియు ప్రాంతీయ డైరెక్టర్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సౌత్ ఈస్ట్ రీజన్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టియన్నారం గ్రామం, హయాత్ నగర్ మండ్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500 068, తెలంగాణ. ఈ నోటిఫికేషన్ విడుదలైన పద్నాలుగు రోజుల్లో కింద పేర్కొన్న చిరునామాకు తెలియజేవచ్చు.

రిజిస్టర్ కార్యాలయం చిరునామా: సర్వే నెం.1/1, ప్లాట్ నెం.24/ఏ, హార్డ్‌వేర్ పార్కు, శ్రీశైలం రోడ్, కంచైమరాట్, రావిర్యాలయ విలేజ్, మహేశ్వరం మండలం, తెలంగాణ, ఇండియా 500005

పిటీషనర్ తరుపు:
సంజయ్ ఫుకలయ్
డైరెక్టర్
(డిఐఎన్: 01643626)

స్థలం: హైదరాబాద్
తేది 22.10.2024

వార్త


మనం ఎంత నిజాయితీపరులమై ఉంటే ప్రభుత్వ పరిపాలన అంత చక్కగా సాగుతుంది.

-జఫర్సన్

# హిందూమైనార్టీలకు కొరవడిన భద్రత

పొరుగుదేశాల్లో భారతీయులపై దాడులు చేయడం, మైనార్టీ వర్గాలకింద అణిచివేత చర్యలకు పాల్పడటం అనేది ఇటీవలి కాలంలో పెరిగిపోయింది. నిన్న మొన్నటివరకూ పాకిస్థాన్‌లో ఇదే పరిస్థితి ఉంది. ఇప్పటికీ కొనసాగుతోంది. ఇప్పుడు కొత్తగా బంగ్లాదేశ్‌లో కూడా ఇదేపరిస్థితి అలుముకుంది. అక్కడిహిందూ మైనార్టీలపై దాడులు పెరిగాయి. వారి వ్యాపారసంస్థలను ధ్వంసం చేయడం,కుటుంబీకులపై దాడులకు పాల్పడటం అనేది పరిపాటిగా మారింది. వాస్తవానికి బంగ్లాదేశ్ ప్రధానిగా షేక్ హసీనా రాజీనామా చేసిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వం ఈ దాడులకు పురిగొలుపుతుందన్నది కాదనలేని వాస్తవం. ఏ కోణం నుంచి చూసినా మైనార్టీలపైనే దాడులు పెరుగుతున్నాయి. ఛట్టోగ్రామ్‌లో జరిగిన భారీ ర్యాలీ ఇప్పుడు హిందువుల్లో ఐక్యతను చాటిచెపుతోంది. బంగ్లాదేశ్ సనాతన్ జాగ్రన్ మంచ్ పేరిట జరిగిన ఈ ర్యాలీ హిందువులపట్ల తాత్కాలిక ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తేటతెల్లంచేస్తోంది. పొరుగుదేశంతో మైత్రీ అవసరమని చెపుతున్న యూనస్ సర్కారు భారత్‌వల్లనే తమకు విముక్తి లభించిందన్నది విస్మరిస్తోంది. ఆనాడు పాకిస్థాన్ చెర నుంచి విముక్తి పొందిన బంగ్లాదేశ్ ఎప్పటికీకూడా భారత్‌కు కృతజ్ఞతా పూర్వకంగానే ఉండాలి. అందుకు బదులుగా ఇప్పుడు భారత్‌పై నిప్పులు చెరుగుతున్నట్లు ప్రస్తుత ఉద్రిక్తతలు స్పష్టంచేస్తున్నాయి. 17కోట్ల బంగ్లాదేశ్ జనాభాలో ఎనిమిదిశాతం వరకూ హిందూ మైనార్టీ వర్గాలున్నాయి. అంటే 13 మిలియన్ల జనాభా బంగ్లా రాజకీయాలను కచ్చితంగా ప్రభావితం చేస్తుంది. ముస్లిం ప్రాబల్యం ఉన్న దేశంగా బంగ్లాదేశ్‌లో కొత్తతరం పాలకులు హిందూ మైనార్టీలపై కక్షలు పెంచుకుంటున్నట్లు జరుగుతున్న పరిణామాలు స్పష్టంచేస్తున్నాయి. మరీ ముఖ్యంగా బంగ్లామాజీ ప్రధాని షేక్ హసీనాకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చారన్న అక్కసుతోనే ఆదేశంలోని హిందూ మైనార్టీవర్గాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు ఉపక్రమిస్తున్నట్లు ప్రస్తుతపరిస్థితులు కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో పరిస్థితులు మరింత దిగజారే ప్రమాదం ఉన్నందువల్ల తనే ఎనిమిది డిమాండ్లతో కూడిన అల్టిమేటమ్ యూనస్ సర్కారుకు ఇచ్చారు. దశాబ్దాల తరబడి బంగ్లాదేశ్‌లో స్థిరనివాసం ఏర్పరుచుకున్న ఈ హిందూ మైనార్టీలపై దాడులు ఎప్పుడూ ఇంతగా జరగలేదు. హసీనా ప్రభుత్వానికి ముందునుంచి మిలిటరీ ఆధ్వర్యంలో కూడా హిందువులను టార్గెట్ చేసిన దాఖలాలు లేవు. హసీనా ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన తర్వాత నుంచే ఈ మతపరమైన హింస పెరుగుతున్నట్లు ద్యోతకం అవుతోంది. అందువల్లనే ఆ దేశంలోని హిందూ సమాజం ఇప్పుడు ఏకతాటిపైకి వచ్చింది. తమకు రక్షణ కల్పించేందుకు వీలుగా ఒక ప్రత్యేక ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి మైనార్టీలపై దాడుల కేసులు సత్వర విచారణచేయాలని కోరుతున్నారు. బాధిత కుటుంబాలకు సరైన రీతిలో పునరావాసం కల్పించాలని, మైనార్టీ పరిరక్షణ చట్టాన్ని ఎలాంటి జాప్యంలేకుండా అమలుచేయాలని ముక్తకంఠంతో కోరుతున్నారు. అంతేకాకుండా దేశ మంత్రివర్గంలోనే మైనార్టీ వ్యవహారాల పేరిట ఒక మంత్రిత్వశాఖ ఉండాలి. ప్రతి విద్యాసంస్థలోను మైనార్టీలకు ప్రార్థనామందిరాలు ఉండాలని లేదా వేదికలయినా ఉండాలన్నది వీరి వాదన. హాస్టళ్లలో కూడా ప్రార్థనా గదులు ఉండాలని సంస్కృతం, పాలి విద్యాబోర్డును ఆధునీకరించడంతోపాటు దుర్గాపూజలకోసం ఐదురోజుల సెలవులు ప్రకటించాలని వారు డిమాండ్లుగా యూనస్ సర్కారుకు పంపించారు. మతపరమైన దాడులపరంగా చూస్తుంటే దుర్గా పూజామండపంపై జరిగిన దాడులనుంచే ఈ మైనార్టీలపట్ల హింసాత్మకవైఖరి ప్రబలిందనే చెప్పాలి. హసీనాపై తిరుగుబాటు ఉద్యమ సందర్భంగా కూడా హిందూ ధార్మిక సంస్థలపై దాడులు జరిగాయి. హిందు వ్యాపారవేత్తల ఇళ్లు, వాణిజ్యసముదాయాలపైనా దాడులుచేసారు. అయినా కూడా తాత్కాలిక ప్రభుత్వం వీటిగురించి ఇప్పటికీ ఎక్కడా ప్రస్తావించడం లేదు. పైగా పొరుగుదేశంతో చెట్టాపట్టాలేసుకుని మరీ తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. తిరుగుబాటుకు కుట్రరచించింది కూడా సౌదీలోనేనని, పాక్‌కు చెందిన ఐఎస్ఐ అధికారుల ముఠా ఒకటి బంగ్లాలో హసీనా వ్యతిరేకులతో సమాలోచనలు చేయడంపై పథకరచన అమలుచేయడం వంటివి అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు పరిస్థితులు చేయిదాటిపోయాయి. తాత్కాలిక ప్రభుత్వంలో హిందువులకు రక్షణ లేకుండాపోయిందనే చెప్పాలి. నోబెల్ పురస్కారగ్రహీత మహ్మద్‌యూనస్ ఇచ్చిన హామీలు కూడా ఎక్కడా అమలుకు రాలేదు. మైనార్టీలపై నేరాలుఘోరాలు పెరుగుతూనే ఉన్నాయి. విధ్వంసం, లూటీ చేయడం, భౌతిక దాడులకు గురిచేయడం వంటివి రానురాను పెరిగిపోతున్నాయి. దుర్గాపూజా మండపాలపై దాడులు, హిందూ దేవాలయాల్లో దొంగతనాలు పెరుగుతుండటం చూస్తుంటే పాకిస్థాన్ తరహాలోనే బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీలకు రక్షణ కరువయిందని తెలుస్తోంది. భారత ప్రధానమంత్రి 2021లో జెషోరేశ్వరి కాళి మాతకు బహుమతిగా ఇచ్చిన కిరీటాన్ని దొంగిలించుకుపోయారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు దుర్గాపూజను బంగ్లాదేశ్‌లో హిందువులు గట్టి బందోబస్తుమధ్య నిర్వహించుకోవాల్సిన పరిస్థితులు అలుముకున్నాయని చెప్పకతప్పదు. యూనస్ సర్కారు తక్షణమే స్పందించి హిందువులపై దాడులు అరికట్టకపోతే భవిష్యత్తులో సరిహద్దు తగాదాలు మరింత ముమ్మరం అవుతాయి. రానురాను దాడులు ప్రతిదాడులు మరింత జరిగే ప్రమాదం లేకపోలేదని ప్రస్తుతపరిస్థితులు చెపుతున్నాయి. బంగ్లాపాలకులు తక్షణమే మేల్కొని హిందుమైనార్టీలకు భద్రత కల్పించకపోతే భవిష్యత్తులో భారీమూల్యం చెల్లించుకునేపరిస్థితులు తాత్కాలిక సర్కారుకు ఎదురవుతాయి.

పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.



శామ్యూల్ జాన్సన్

ఒకరితో స్నేహం చేసేటప్పుడు నెమ్మదిగా ప్రారంభించాలి. స్నేహం కలిసిన తర్వాత మరెన్నడూ విడిచిపెట్టకూడదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



### కాలుష్యాన్ని తగ్గించాలి

దీపావళి అంటే దీపాల పండుగ. కానీ నేడు కేవలం బాంబుల మోతతో శబ్దకాలుష్యాన్ని పొగతో వాయుకాలుష్యం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ అసలైన దీపావళి కాదు. అసలే దేశంలో రోజురోజుకు వాయుకాలుష్యం పెరుగుతుంది. వాహనాలద్వారా విష వ్యర్థాల వల్ల ఎంతో కాలుష్యం పెరుగుతుంది. దీనివల్ల ఊపిరితిత్తుల అనారోగ్యాలు కలుగుతాయి అనిడాక్టర్లు చెబుతున్నారు. ఈ వాయుకాలుష్యం వల్ల జంతు జలానికి పక్షులకు సైతం ఎంతో నష్టం జరుగుతోంది. పుడమికి నష్టం కలిగించే ఈ బాంబుల మోతతో కాకుండా కేవలం వెలుగులు నింపే కాంతులు వెదజల్లే దీపాలను వెలిగించి పండగ చేసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించాలి

తెలంగాణలో ఇటీవల హైదరాబాద్ మహానగరంతోపాటు జిల్లాలోని అనేకప్రాంతాలలో రెస్టారెంట్లు హోటళ్లలో తయారు చేస్తున్న ఆహార పదార్థాలను అందులో ఉపయోగిస్తున్న వస్తువులను ఫుడ్‌సేఫ్టీ స్థానిక సంస్థల అధికారులు పరిశీలిస్తున్నారు. నాసిరకమైన కుళ్లిపోయిన పదార్థాలను పరిశీలించి ఆయా యజమానులపై తగు చర్యలు తీసుకోవడం పాటు వాటిని మూసివేస్తూ కేసులు కూడా నమోదు చేస్తున్నట్లు దినపత్రికలు ప్రసార మాధ్యమాల ద్వారా చూస్తున్నాం. వీధుల్లో నిర్వహిస్తున్న భోజనశాలలు, టిఫిన్ సెంటర్లలో కూడా ఫుడ్ సేఫ్టీ, స్థానిక సంస్థ అధికారులు కలిసి తరచుగావారు ఉపయోగిస్తున్నఆహారపదార్థాలను పరిశీలించాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### మేధావి వర్గం చైతన్యం ఇదేనా?

గ్రాడ్యుయేట్ మండలి ఎన్నికల ఓటర్ నమోదులో విద్యావంతులు, మేధావి వర్గం ఓటు నమోదు ప్రక్రియ శాతం చాలా తక్కువగా ఉంటుంది. సాధారణ ఎన్నికలకు భిన్నంగా ఉండే ఓటునమోదు ప్రక్రియలో విద్యావంతులు ఓటు నమోదులో అలసత్వం చూపిస్తున్నారు. అటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఓటు హక్కు నమోదు చేయకుండా ఉండే ఉపాధ్యాయుల శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వ యాజమాన్యాల ఉపాధ్యాయుల కంటే ప్రైవేట్ పాఠశాలలో సెకండరీ స్థాయి బోధన చేసే ఉపాధ్యాయులు ఓటు నమోదు అధికంగా ఉండే అవకాశం ఉంది.

-బి.సురేష్, శ్రీకాకుళం జిల్లా

### అమరావతి రైల్వే స్టేషన్

ఎపి రాజధాని అమరావతిలో రాబోవు నాలుగేళ్లలో రైల్వేస్టేషన్ ఏర్పాటు కానుండడం రాష్ట్రప్రజలకు శుభసూచకం. గుంటూరు జిల్లా నంబూరు నుంచి అమరావతి మీదుగా ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం వరకు 57 కిలోమీటర్ల రైలు మార్గం నిర్మించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు రూ. 2,245 కోట్లు ఖర్చు చేయనున్నారు. దీంతో అమరావతి నుంచి దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, నాగపూర్, ముంబై వంటి నగరాలతో రైలు మార్గం ఏర్పడడమే కాక, కృష్ణపట్నం, కాకినాడ, మచిలీపట్నం వంటి ఓడరేవులకు కూడా రవాణా సౌకర్యం కలుగనుంది. ఎన్నో దశాబ్దాలుగా తెలుగు ప్రజలు కొత్త రైలు మార్గాల ఏర్పాటును ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం చొరవతో కేంద్రం ఈ కొత్త రైలు మార్గాన్ని కేటాయించింది. భవిష్యత్తులో పారిశ్రామిక, వ్యవసాయ రంగం ఊపందుకోనుంది.

- చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రకకట్టడాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనంలో కూలిపోతున్నాయి. కరీంనగర్‌లోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండల కేంద్రంలోని కోటగుళ్లు, జనగామా జిల్లా రఘునాథ్ పల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో గల నాలుగువందల ఇరవై సంవత్సరాల చరిత్ర ఉన్న చారిత్రక కట్టడం కూలిపోవడం బాధాకరం. చారిత్రాత్మక సుందరమైన కట్టడాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. తక్షణమే శిథిలావస్థకు చేరుకున్న పురాతన కట్టడాలను గుర్తించి మరమ్మత్తు చేయాలి.

-కామిడి సతీష్ రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పేదలకు శాపంగా మారిన హైడ్రా

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం హైడ్రాపేరుతో పేదల ఇండ్లు కూల్చడం అన్యాయం. వారు రూపాయి రూపాయి పోగు చేసుకున్న డబ్బుతో ఇల్లునిర్మించుకుంటే, మరికొందరు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చడం సరైన నిర్ణయం కాదు. ఇండ్లు కూల్చి వారికి పునరావాసం కల్పించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇండ్లు కోల్పోయిన వారిని ఆదుకోవాలి.

-ఎం.అఖిలప్రియా, నల్గొండజిల్లా

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# బ్రిక్స్ సమ్మిట్ భారత్‌కు లాభదాయకమే!

ప్రధాని మోడీ ఎప్పుడూ ఉటంకించే సిద్ధాంతం, డైలాగ్స్ -డిప్లమసీ ముఖ్యం యుద్ధంకాదు' అని అనటంతో పాటు యుద్ధ భూమిలో పరిష్కారాలు దొరకవు అన్న సహేతుకమైన నిజాన్ని చెప్పటం, భారతదేశం సమదూరం పాటిస్తూ యుద్ధాలకు దూరంగా చర్చలూ, దౌత్యపరమైన పరిష్కారాలకు దగ్గరగా ఉంటుందని సంఘర్షణలను సృష్టించే దేశాలకు చెప్పినట్లయింది. అంతేకాదు ఇజ్రాయిల్‌కు సంబంధించిన గాజా డిక్లరేషన్‌లో పాలస్తీనను గట్టిగా సపోర్టు చేయడం కూడా ఆకర్షించింది. ఏదిఏమైతేనేం బ్రిక్స్ సమావేశం జటిలమైన సమస్యలను సమదృష్టితో చర్చల ద్వారా పరిష్కారాల దిశగా ప్రయత్నించడం గొప్ప పరిణామంగా భావించక తప్పదు. ఇరాన్- యుఎఇ, ఈజిప్ట్- ఇథోపియా, ఇండియా -చైనా లాంటి దేశాల మధ్య ఉన్న సమస్యలను మరొక్కసారి బేరీజువేసుకొనే ప్రయత్నం బ్రిక్స్ సమ్మిట్‌ద్వారా కలిగిన లాభంగా భావించవచ్చు. మనదేశానికి సంబంధించి నంత వరకూ ప్రధాని మోడీ, చైనా ప్రెసిడెంట్ జిన్ పింగ్‌ల మధ్య జరిగిన సమావేశాలద్వారా ఎన్నోయేళ్ల తరబడి ఉన్న లైన్‌ఆఫ్ కంట్రోల్ సమస్య ముఖ్యంగా డోక్‌లాం విషయంలో పరిష్కార దిశగా అడుగులుపడ్డాయని చెప్పుకోవచ్చు.



రావులపాటి సీతారాంరావు

భారతదేశ మొక్కటే కాదు ప్రపంచంలోని అన్ని దేశాలువిదేశాంగ విధానాలను మరొక్కసారి విధానపరంగా ఆలోచించుకొని సరిదిద్దుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కెనడా దేశంతో భారతదేశ సంబంధాలు దిగజారే పరిస్థితులు ఏర్పడతాయని ఎవరూ ఊహించనేలేదు. కెనడాతో దౌత్య సంబంధాలు చెడటానికి కారణం హరదీప్ సింగ్ నిజ్జర్ అనే ఖలిస్థాన్ నాయకుడిని హత మార్చటంలో మన ఏజెంట్ల హస్తముందని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో, ఎలాంటి ఆధారాలు లేకుండానే, రాబోయే ఎన్నికలలో తన పార్టీకి లబ్ధి చేకూర్చడానికి ఒక సాకును వెతికి పట్టుకొని మనదేశం మీద అభాండం వేయడంతో ఇరు దేశాల రాయబారులనూ, అధికారులనూ, దేశం నుంచి బహిష్కరించడం, త్రిప్పి పంపటం దాకా పరిస్థితులు దారితీయడం అనూహ్యంగా జరిగిపోయాయి. ఉక్రెయిన్ సమస్య రష్యాసమస్య! కానీ ఇరుపక్షాలూ అన్ని దేశాలకూ పులమటడానికి ప్రయత్నిస్తున్నాయి. మన ప్రధాని మోడీ సంయమనంతో వ్యవహరిస్తుండటం చేత మనదేశ అలీన విధానానికి గౌరవంతోపాటు మన ప్రధాని సమస్యను పరిష్కరించడంలో జోక్యం చేసుకోవాలని ఇరు పక్షాలు కోరుతుండటం గమనార్హం. ఇవి చాలవనట్లు ఇజ్రాయిల్ లెబనాన్ మధ్య భీకర యుద్ధాలలో ఇరాన్ కూడా తలదూర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది. హెజ్‌బొల్లా దళాలను బలోపేతం చేసి లెబనాన్, ఇరాన్‌లు ఇజ్రాయిల్‌ను దెబ్బతీయాలని చూశాయి. కానీ ఇజ్రాయిల్ మెరుపుదాడులతో హెజ్‌బొల్లాను కట్టడి చేయడమే కాకుండా చీఫ్ నస్రల్లా తర్వాత ఆస్థాయి నాయకులను అంతమొందిస్తూ 'నన్నెవరూ కట్టడి చేయలేరు' అన్నట్లు తెగింపు ధోరణితో ఇప్పటివరకూ పైచేయి సాధిస్తుండటం శత్రువులను భయభ్రాంతులకు లోనుచేస్తుంది. భారతదేశానికి పొరుగుదేశాలతోనే ఎడతెగని సమస్య అని దౌత్య నిపుణుల అంచనా! చైనా, పాకిస్థాన్‌లు మనకెప్పుడూ పక్కలో బల్లాలే! చైనా కుటిలత్వం వెనుక కనపడని దీర్ఘకాల ప్రణాళికలతో భారతదేశాన్ని అంతర్జాతీయంగాతనను మించి పోనివ్వకుండా కట్టడిచేయాలనే వ్యూహరచనలలో సైతం భారతదేశం తిప్పికొట్టడానికి సన్నద్ధం అయినప్పుడు, రెండు అడుగులు వెనక్కు వేసి చీనీ-భారత్-భాయీ భాయీ అని మోసపూరిత సిద్ధాంతాన్ని మళ్లీ తెరమీదకు తేవటం అలవాటుగా మార్చుకుంది. పాకిస్థాన్‌కూ భారతదేశానికి పాలివాళ్ల తగాదాల మాదిరి ఎప్పుడూ ఏదో ఒక గొడవ ఉంటూనే ఉంటుంది. రెండు దేశాల ప్రజలు ఒకరినొకరు ఆదరించుకుంటారు, గౌరవించుకుంటారు. కానీ పాకిస్థాన్‌లోని మిలటరీ అధికారుల చేతుల్లో అక్కడి ప్రభుత్వాలు బందీలుగా మారటంతో ఎంతటి మంచి పాలకులు అనుకున్నవారుకూడా భారతదేశంతో ఆర్మీ వల్ల తగాదాలూ, మతసంబంధ గొడవలు, అన్నిటినీ మించి బార్డర్ సమస్యలతోపాటు, నిరంతరం కాశ్మీరు సమస్యను ఎగదోసే అక్కడి నాయకుల వల్ల రావణకాష్టం మండుతూనే ఉంటుంది. ఇండియా చైనాల మధ్య సంబంధాలు మెరుగుపడే సూచనలు ప్రస్తుతం వెలుగులోకి వస్తున్నాయి. డెప్సాంగ్, డెమ్‌చోక్‌లలో 2020 సంవత్సరంలో ఇరు దేశాల మధ్య తగాదాలు తారస్థాయికి చేరుకున్నాయి. వాస్తవ అధీన రేఖ విషయంలో (లైన్ ఆఫ్ ఏక్చువల్ కంట్రోల్) తూర్పులడక్ ప్రాంతంలో ఈ గొడవలు బాగా ముదిరాయి. కానీ ఈ మధ్యనే ఒక ఒడంబడికద్వారా




ఈ సమస్యను పరిష్కరించుకోవడంతోపాటు పూర్వం యధావిధిగా అనుకున్న వాస్తవ అధీన రేఖనే తు.చ తప్పకుండా పాటిద్దామని ఇరుపక్షాలు అనుకోవటం దిశగా చర్యలు చేపట్టడం శుభసూచకంగా పరిగణించకతప్పదు. అయితే అంతర్జాతీయస్థాయిలో దేశాల మధ్య పరస్పర అవగాహనతోపాటు సత్సంబంధాలు ఏవిధంగా నెలకొల్పుకోవాలన్న విషయంలో బ్రిక్స్‌సమ్మిట్ ముఖ్యంగా పడమర దేశాలపరంగా కొంతమేర పరిష్కారాలవైపు అడుగులు వేస్తున్న సూచనలు కనపడుతున్నాయి. కజాన్‌లో అంటే రష్యా భూభాగంలో 2022 ఉక్రెయిన్ యుద్ధం తర్వాత జరుగుతున్న పెద్ద సమావేశంగా భావించవచ్చు. తొమ్మిది దేశాల నాయకులు ఈ సమ్మిట్‌లో పాల్గొనటంతోపాటు 30 మంది నాయకులు దక్షిణ గ్లోబల్ ప్రాంతం నుంచి ప్రత్యేకంగా రావటం కూడా రష్యా దేశం స్నేహితులు లేని ఒంటరి దేశంగా భావించనవసరం లేదన్న విషయాన్ని తేటతెల్లం చేస్తున్నది. ఉక్రెయిన్ సంఘర్షణ వల్ల ఒకవిధంగా రష్యా ఒంటరిదయిపోతున్న దేశంగాచాలామంది అనుకున్నారు. కజాన్ డిక్లరేషన్ ఆర్థిక పురోభివృద్ధితోపాటు ఈ దేశాల మధ్య ఆర్థికపరమైన దృఢసంబంధాలు ఏర్పరుచుకొనే ఒడంబడికతో సిద్ధంగా ఉన్నాయన్న సంకేతం ఇవ్వటంతో ఇరాన్, రష్యాలకు వ్యతిరేక సాంక్షన్లు సాధ్యపడవని స్పష్టం చేసినట్లయింది. ఇంటర్ బ్యాంక్ సహకారం, దృఢపర్చే మెకానిజం, ఆహార ధాన్యాలు ఇచ్చిపుచ్చుకోవటాలు, క్రాస్ బార్డర్ పేమెంట్ విధానం, ఇన్సూరెన్సు కంపెనీల సహకారం, బ్రిక్స్ కొత్తగా ఏర్పరిచే డెవలప్‌మెంట్ బ్యాంక్, బ్రిక్స్ దేశాల మధ్య ఇచ్చి పుచ్చుకొనే లాభాల జాబితాను ధృవపర్చినట్లయింది. అంతేగాదు ఇరాన్, ఈజిప్ట్, ఇథోపియా, యు.ఏ.ఇ సౌత్ అరేబియాలను బ్రిక్స్‌లో చేర్చుకోవటంతో వెస్ట్రన్ దేశాల ఆర్థిక బలాలను కౌంటర్ బాలన్స్ ఈ బ్రిక్స్ సమ్మిట్ చేస్తున్నదా అన్న అభిప్రాయం కూడా కలగక మానదు. నిజానికి బ్రిక్స్‌లో చేరిన చాలా దేశాలతో, అమెరికాకు సత్సంబంధాలతోపాటు ఆర్థిక సంబంధాలు కూడా దృఢంగానే ఉన్నాయి. యూరప్ దేశాలతో కూడా అదే రకమైన స్నేహ సంబంధాలున్నాయి. ఈ బ్రిక్స్ సమ్మిట్ అమెరికా, యూరప్ దేశాల (ఓల్డ్‌గార్డ్ అనబడే) నాయకత్వాన్ని దెబ్బతీసేట్లు కనపడకపోయినా, ఓల్డ్ గార్డ్ దేశాలకు మనస్తాపం కచ్చితంగా ఈ బ్రిక్స్ సమ్మిట్ కలిగిస్తుంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రధాన మంత్రి మోడీ పాత్ర, ప్రాముఖ్యతను సంతరించుకుంటున్న విషయాన్ని విదేశాంగ నిపుణులు, దౌత్యసంబంధాలతో ఆరితేరినవారు గమనిస్తూనే ఉన్నారు. బ్రిక్స్ సమ్మిట్ అంతర్గత సమావేశంలో ప్రధాని మోడీ ఈ సమ్మిట్ దేశాలను విభజించడానికి కాదు, దేశాలన్నిటినీ కలుపుకొని పోవడానికని చెప్పడం మోడీ విశిష్టపాత్రను, ముందు ముందు అంతర్జాతీయంగా భారతదేశ ప్రాముఖ్యతను అంతర్జాతీయంగా పరిగణనలోకి తీసుకొనక తప్పటంలేదు. అంతేగాదు బ్రిక్స్‌లో ఉన్న భారతదేశం ఒక్కటే అమెరికా సారథ్యంలో ఉన్న 'క్వాడ్', 'ఇండో -పాసిఫిక్ ఎకనామిక్ ఫ్రేమ్ వర్క్'లో కూడా భాగస్వామిగా ఉండటంవిశేషం. ఆ విధంగా భారతదేశం అన్ని దేశాలమధ్య సమతుల్యతను పాటింపచేయడంలో తన ప్రత్యేకతను నిలబెట్టుకోవచ్చు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ ఎప్పుడూ ఉటంకించే సిద్ధాంతం, డైలాగ్స్ -డిప్లమసీ ముఖ్యం యుద్ధంకాదు' అని అనటంతో పాటు యుద్ధ భూమిలో పరిష్కారాలు దొరకవు అన్న సహేతుకమైన నిజాన్ని చెప్పటం, భారతదేశం సమదూరం పాటిస్తూ యుద్ధాలకు దూరంగా చర్చలూ, దౌత్యపరమైన పరిష్కారాలకు దగ్గరగా ఉంటుందని సంఘర్షణలను సృష్టించే దేశాలకు చెప్పినట్లయింది. అంతేకాదు ఇజ్రాయిల్‌కు సంబంధించిన గాజా డిక్లరేషన్‌లో పాలస్తీనను గట్టిగా సపోర్టు చేయడం కూడా ఆకర్షించింది. ఏదిఏమైతేనేం బ్రిక్స్ సమావేశం జటిలమైన సమస్యలను సమదృష్టితో చర్చల ద్వారా పరిష్కారాల దిశగా ప్రయత్నించడం గొప్ప పరిణామంగా భావించక తప్పదు. ఇరాన్- యుఎఇ, ఈజిప్ట్- ఇథోపియా, ఇండియా -చైనా లాంటి దేశాల మధ్య ఉన్న సమస్యలను మరొక్కసారి బేరీజువేసుకొనే ప్రయత్నం బ్రిక్స్‌సమ్మిట్‌ద్వారా కలిగిన లాభంగా భావించవచ్చు. మనదేశానికి సంబంధించి నంత వరకూ ప్రధాని మోడీ, చైనా ప్రెసిడెంట్ జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన సమావేశాలద్వారా ఎన్నోయేళ్ల తరబడి ఉన్న లైన్ ఆఫ్ కంట్రోల్ సమస్య ముఖ్యంగా డోక్‌లాం విషయంలో పరిష్కార దిశగా అడుగులుపడ్డాయని చెప్పుకోవచ్చు.

# జనాభా పెరుగుదలపై పాలకుల దృష్టి

తరిగోపుల నారాయణస్వామి

భారతదేశ జనాభాకు సంబంధించి ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య తీవ్రమైన వ్యత్యాసం ఉన్నట్లు నివేదికలు తెలియచేస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలలో జనాభా పెరుగుతుంటే దక్షిణాది రాష్ట్రాలలో జనాభా తగ్గుతున్నది. ఈ జనాభా తగ్గుదలకు కారణాలను అన్వేషించే పరిస్థితులలో దక్షిణాది రాజకీయ నాయకులున్నారు. ఒకప్పుడు జనాభా నియంత్రణ గురించి మాట్లాడిన ఈ నాయకులే నేడు జనాభా పెరుగుదల అవవ్యకతను గుర్తించి ప్రజలకు జనాభా పెంచినట్లయితే ప్రోత్సాహకాలు కూడా ఇస్తామని ప్రకటనలు గుప్పిస్తున్నారు. జనాభా తగ్గుదలకుగల కారణాలను మొదటిగా విశ్లేషించుకోవాలి. అందులో ముఖ్యంగా ఆలస్యంగా వివాహాలు జరగడం, వివాహాలే వద్దనుకునేవారి సంఖ్య పెరగడం, జీవన వ్యయం రోజురోజుకు పెరగడం, కొంతమందిలో ఒత్తిడితో కూడినటువంటి జీవన విధానం ఉండడం, ఫలితంగా వివాహాలు జరగకపోవడం. సూక్ష్మంగా చెప్పాలంటే దక్షిణాదిన జనాభా తగ్గుదలకు ప్రధాన కారణం రాజకీయ నాయకులే వస్తువుల రేట్లు గణనీయంగా పెంచడంమూలంగా జీవన వ్యయం రోజురోజుకు అనేక రెట్లు పెరుగుతుంది. దీనిమూలంగా వివాహం చేసుకున్న దంపతులు కుటుంబపోషణభారమై ఏకసంతానానికి వస్తున్నారు. అదే సమయంలో రోజురోజుకు నిరుద్యోగ సమస్య పెరగడం మూలంగా జీవితంలో స్థిరపడకపోవడంవలన కొంత మంది వివాహాలు చేసుకోవడంలేదు. అలాగే మరికొందరు వివాహం చేసుకున్నప్పటికీ పిల్లలను కనాలనే ఆలో



చన లేకుండా సరి కొత్త జీవనవిధానాన్ని కొనసాగిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులు దక్షిణాది రాష్ట్రాలలో ఎక్కువగా ఉన్నాయి. ఫలితంగా ఉత్తరాదిరాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాలలో గణనీయంగా జనాభా తగ్గుతున్నది. జనాభా తగ్గుదల వలన ప్రజలకన్న ఎక్కువగా రాజకీయ పార్టీలలో కలవరం మొదలైయింది. దీనికికారణాలు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే బడ్జెట్ జనాభాపరంగా కేటాయిస్తారు. దీని ఫలితంగా ఉత్తరాది రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణాదిరాష్ట్రాలకు కేటాయింపులు తగ్గిపోయి ప్రజలకు మౌలికవసతులుకల్పించడం, మెరుగైన జీవనవిధానాన్ని కల్పించడం పాలకులకు కష్టమవుతుంది. అదే సమయంలో జనాభాఆధారంగా పార్లమెంటు సభ్యుల స్థానాలు, అసెంబ్లీ స్థానాలు తగ్గిపోతాయి. అదే సమయంలో వృద్ధుల సంఖ్య పెరిగి యువత సంఖ్య తగ్గిపోతే అభివృద్ధిమీద తీవ్రప్రభావం చూపడమేగాక రాష్ట్రఅభివృద్ధికి, దేశాభి వృద్ధికి తీవ్ర ప్రతిబంధం అవుతుంది. ప్రధానంగా జీవన వ్యయం తగ్గించాలి. అన్ని స్థాయిలలోఉన్న ప్రజలు సౌకర్య వంతంగా జీవనవిధానం కొనసాగించే పరిస్థితులు కల్పించాలి. ప్రభుత్వరంగంలోనే అన్నిసదుపాయాలు మెరుగైన స్థితిలోకల్పించాలి. ప్రతిఒక్కరికి ఉపాధిఅవకాశాలు కల్పించాల్సినబాధ్యత కూడాఉన్నది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలోభారతదేశం మెరుగైన స్థితిలోఉండాలి అంటే జనాభానే స్థిరంగా ఉంచుకోవాలి. 2047నాటికి ప్రపంచంలోనే మూడవ అగ్రశ్రేణి ఆర్థికవ్యవస్థగా ఉండాలని పాలకులు కలలుకంటున్నారు. వారికల నిజంకావాలంటే దేశంలో యువతరం ఉండాలి.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలెప్పటికి?

జవ్వాజి దిలీప్

విద్య అనేది మనదేశంలో పురాతన కాలం నుంచి సైతం అతి ప్రాముఖ్యమైనదిగా భావించేవారు. విద్యకు విజ్ఞానాన్ని బోధించే వారికి సైతం అధిక ప్రాముఖ్యతని ఇచ్చేందుకు అవకాశం ఉండేది. అందుకే అప్పట్లోనే మనదేశంలో నలంద, తక్షశిల లాంటి విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసుకున్నాం. అయితే ఇప్పుడు విద్య అందులోనూ ఉన్నత విద్య, డిగ్రీ ఇంజినీరింగ్, మెడిసిన్, వివిధ వృత్తి విద్యా కోర్సులు రూపాంతరంచెందింది. ఈ ఉన్నతవిద్య అన్నివర్గాలకు దళిత గిరిజనులకు, బీద, బడుగు బలహీన వర్గాలకు, శ్రామిక కార్మిక, కర్షకవర్గాలకు సైతం అందుబాటులో ఉండే విధంగా గత ప్రభుత్వాలు ఆలోచించి మహత్తరమైన వ్యూహంతో ఒక గొప్ప పథకానికి శ్రీకారం చుట్టారు. ఆ పథకానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంగా నామకరణం చేశారు. యుద్ధప్రాతిపదికన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి విధి విధానాలను రూపొందించారు. ప్రభుత్వ ఉద్యోగం లేని రెండు లక్షల వార్షికాదాయంలోపు గల కుటుంబాలకు సంబంధించిన అర్హులైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని వర్తింప చేసి, ఇంజినీరింగ్ కోర్సు చదవాలని భావిస్తే ఇంజినీరింగ్ కోర్సుకి అయ్యే మొత్తం ఫీజును, అంతేకాకుండా వివిధ రకాల కోర్సులను చదివితే ఆయా కోర్సుల ఫీజులను మొత్తం ప్రభుత్వమే చెల్లించాలని నిర్ణయించి ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ అనే పథకాన్నిప్రారంభించారు. ఆ ప్రభుత్వ హయాంలో కొన్ని సంవత్సరాల పాటు అంతరాయం లేకుండా జరిగినప్పటికీ, ప్రభుత్వాలు, అధికారులు మారుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి బదులుగా మిగతా సంతుష్టీకరణ పథకాలు ఇకా వేరే పథకాలపై శ్రద్ధవహించి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తూ ఆ పథకాన్ని నీరుగార్చారు. అయితేప్రభుత్వం రేపటితరం కోసం రానున్న రోజుల్లో రాష్ట్రం తద్వారా దేశ అభివృద్ధి కొరకు పెడుతున్న పెట్టుబడిగా భావించాల్సిందిపోయి ఈ పథకాన్ని ఒక వృధా ఖర్చులాగా భావించారు. దాని కారణంగా బీద, బడుగు బలహీనవర్గాలకు ఉన్నత విద్య దూరమయ్యే పరిస్థితి వచ్చింది. అల్పసంఖ్యాక వర్గాలకు, గిరిజనులకు ఉన్నత విద్య ఒక అందని ద్రాక్షలాగా తయారైంది. ప్రతిసంవత్సరం దాదాపుగా ప్రతియేటా 10 లక్షల నుండి 12 లక్షల విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి నమోదు చేసుకుంటున్నారు. దీని కారణంగా ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం రెండువేల కోట్ల నుండి 2450 కోట్ల వరకు ఆర్థిక భారం పడనున్నది. అయితే ఇంతకు పూర్వం పూర్తిగా ఆయా కోర్సుల మొత్తం ఫీజును ప్రభుత్వమే భరిస్తూఉండేది. అయితే ఇప్పుడు మాత్రం ఇందుకు భిన్నంగా ఫీజు35వేల రూపాయల కంటే అదనంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం కేవలం 35వేల రూపాయలుమాత్రమే ప్రభుత్వంచెల్లిస్తుంది. దీనికారణంగా మిగతా ఫీజును చెల్లించే క్రమంలోసైతం సామాన్య విద్యార్థుల మీద వారి కుటుంబాలమీద తీవ్రమైన ఆర్థికభారం పడుతుందనేది ఎవరు కాదనలేని నిజం. దీని కారణంగా విద్యార్థులు ప్రభుత్వం విడుదల చేసే 35వేలు కాకుండా తక్కిన అనగా



మిగతా ఫీజుకోసం ఐదు రూపాయలకి, పది రూపాయలకు అప్పులను తీసుకువచ్చి చెల్లిస్తున్నారు. ప్రభుత్వం విడుదల చేసే 35వేల రూపాయలు సైతం సమయానికి విడుదల చేయని కారణంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఉన్నత విద్యను అభ్యసించాలి అనే ఆశను కోరికలను చంపుకుంటున్నారు. దీని కారణంగా అనేక మంది విద్యార్థులు ఆర్థికపరమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం చేస్తున్న ఆలస్యం, పథకాల అమలు తీరు సరిగా లేని కారణంగా చివరకు కోర్సులు పూర్తయిన విద్యార్థులు సైతం ఇంకా పై చదువుల కోసమో, ఉద్యోగ అవకాశాల కోసమో ఏమో విద్యార్థులుధ్రువ పత్రాలు ఇవ్వాలి అని యాజమాన్యాలను కోరటం, చదువులు అయిపోయిన విద్యార్థులకు సైతం ప్రభుత్వంవిడుదలచేయాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదలచేయని కారణంగా విద్యార్థులు అత్యంత తీవ్రమైన మనో వేదనకు గురవుతూ యాజమాన్యాలుచేస్తున్న పాశవికచర్యలకు విద్యార్థులు బలైపోతున్నారు. చివరకు ఉన్నత చదువుల అవకాశం వదులుకోలేక, వచ్చినఉద్యోగ అవకాశాన్ని వదులుకోలేక తల తాకట్టు పెట్టి అప్పులు తెచ్చి కళాశాలల ఫీజులను చెల్లించి విద్యార్థులు ధృవపత్రాలను తీసుకుంటున్నారనేది ఎవరు కాదనలేని నిజం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి కూడా తెలంగాణలో విద్యారంగ పరిస్థితి అత్యంత దయనీయంగా రోజురోజుకు దిగజారుతూ విద్యాలయాల ప్రమాణాలు పడిపోతూ వస్తున్నాయి. గత ప్రభుత్వహయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడిచారు. విడుదల చేసేనిధులను సమయానికి విడుదల చేయలేదు. విద్యారంగాన్ని గాలికి వదిలేశారు అనేది ఎవరు కాదనలేని నిజం. అయితే కనీసం ఇప్పుడు గద్దెనెక్కిన ముఖ్యమంత్రి స్కిల్ యూనివర్సిటీ లాంటి గొప్ప ఆలోచనలు చేస్తుంటే రాష్ట్రంలో విద్యారంగంలో గణనీయంగా మార్పులు వస్తాయి అని అనుకున్నారు. కానీ ఈ ప్రభుత్వంతీరు సైతం అలాగేఉంది. ఈ రోజువరకు విద్యాశాఖకి ఒక మంత్రి లేరు. విద్యాశాఖపై ఒక సమావేశం నిర్వహించింది లేదు. ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు అయితే ముందు ఏ ప్రభుత్వం ఉన్నా ఇప్పుడు ఉన్న ప్రభుత్వం విడుదల చేసి విద్యార్థి సమాజానికి భరోసా ఇవ్వాలి. దాదాపుగా 2020-21 విద్యాసంవత్సరం నుండి 2021-22, 2022-23, 2023-24 వరకు దాదాపుగా 8350 కోట్ల రూపాయలు ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి. ప్రైవేట్ కళాశాలల్లో, ప్రభుత్వ కళాశాలల్లో ప్రభుత్వం ఫీజురీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోతే మేమే చెల్లిస్తాం అని సైతం భయభ్రాంతులకు గురి చేసి బాండ్ పేపర్‌పై అండర్ టేకింగ్ రాయించుకుంటున్నారు. ప్రభుత్వకళాశాలల్లో సైతం 100రూపాయల, 200 రూపాయల బాండ్ పేపర్‌పై అండర్ టేకింగ్ రాసి ధృవ పత్రాలను తీసుకొనే దుస్థితి ప్రభుత్వ విశ్వవిద్యాలయ, కళాశాల్లోనే ఉంటే ఇక ప్రైవేట్ కళాశాలల్లో ఎంతటి దారుణ పరిస్థితులు ఉంటాయో. కావున ప్రభుత్వం విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేస్తే విద్యాలయాల్లో చక్కని విద్యా వాతావరణం ఉంటుంది అని విద్యార్థి సంఘాలు భావిస్తున్నాయి. దాదాపు నాలుగు సంవత్సరాల నుండి బకాయిలు విడుదల కానీ కారణంగా రాష్ట్రంలో డిగ్రీ, పిజి, ఫార్మసీ కళాశాలల యాజమాన్యాలు, కళాశాలలను మూసివేసి ప్రభుత్వానికి తమ సమస్యలను తెలియచేస్తున్నాయి. ఇదిలానే కొనసాగితే నెమ్మదిగా ఇంజినీరింగ్ కళాశాలలను సైతం మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. దాని కారణంగా విద్యార్థులు విలువైన తమ విద్యాసంవత్సరాన్ని కోల్పోవాల్సి వస్తుంది. ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలనీ, విడుదల చేసి విద్యార్థులకు అండగా ఉంది అనే భరోసా కల్పించాలి.



## నవంబరు 26న పార్లమెంటు ప్రత్యేక సమావేశం

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** భారత రాజ్యాంగానికి ఆమోదం లభించి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నవంబరు 26న పార్లమెంటు ఉభయ సభలు ప్రత్యేకించి సమావేశం నిర్వహిస్తున్నాయి. 1949 నవంబరు 26న రాజ్యాంగాన్ని ఆమోదించిన పార్లమెంటు సెంట్రల్ హాలులోనే ఉభయసభల సభ్యులు సమావేశం అవుతారు. రాజ్యాంగానికి ఆమోదం లభించినప్పటినుంచి ఇప్పటివరకూ వివిధ అధికరణాలు చట్టాల్లో జరిగిన మార్పులు చేర్పులకు సంబంధించిన అంశాలు ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. గతంలో నవంబరు 26వ తేదీని జాతీయ న్యాయదినోత్సవంగా నిర్వహించేవారు. అయితే 2015లో అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని ఆరోజును రాజ్యాంగ దినోత్సవంగా మార్చారు. వచ్చే నవంబరు 26 నాటికిమన రాజ్యాంగం ఆమోదం పొంది సరిగ్గా 75ఏళ్లు పూర్తవుతుంది. ఈనేపథ్యంలో ఆరోజున పార్లమెంటు ఉభయసభలను ప్రత్యేకించి సమావేశపరచాలని కేంద్రం నిర్ణయించింది.

## యువ న్యాయవాదులకు సరైన జీతాలివ్వాలి

### సీనియర్లకు చీఫ్ జస్టిస్ సూచన

**న్యూఢిల్లీ,అక్టోబరు 27:** న్యాయవాదులు తమ వద్దకు శిక్షణ నిమిత్తం వచ్చే యువ లాయర్లకు సరైన పారితోషికాలు ఇవ్వడంనేర్చుకోవాలని సుప్రీంకోర్టుప్రధాన న్యాయమూర్తిజస్టిస్ డివై చంద్రచూడ్ సూచించారు. న్యాయరంగం అత్యం



త క్లిష్టమైనదని, యువ లాయర్లకు తొలిరోజుల్లో పడే పునాదే వారి భవితను చివరివరకూ నడిపిస్తుందని అన్నారు. న్యాయవాద వృత్తిలోకి వస్తే తొలిరోజుల్లోనే పెద్దమొత్తాల్లో జీతాలు రావని, కష్టపడటం చేసేపనిలో చిత్తశుద్ధి కనిపించడం వంటివినేర్పించి ఈ రంగంలో నిలబడలేఆ యువ లాయర్లనుప్రోత్సహించడం అవసరం. ఎంతో నేర్చుకోవాలనే తపనతో వారు వస్తారు. ఎన్నో విషయాలను వారు పంచుకోవాలనుకుంటారని, ఈవిషయంలో ఒకరికొకరు సహకరించుకుంటూ వెళ్లాలని, వారి వేతనాలు పారితోషికాల విషయంలో వ్యవస్థాపరంగాను తప్పని సరిగా కొన్ని మార్పులు రావాలన్నారు. శాస్త్రీయ సంగీత కళాకారిణి అయిన మా అమ్మ నన్ను అప్పు డప్పుడూ ముంబయిలోని ఆకాశవాణి స్టుడియోకు తీసుకెళ్లేదని, అప్పుడు తాను మూడు, నాలుగు తరగతుల్లో ఉన్నానని గుర్తు చేసుకున్నారు. మా కుటుంబం ఢిల్లీకి వచ్చాక కాలేజి రోజుల్లో అక్కడి ఆకాశవాణిలో స్వర పరీక్షల్లో ఎంపికై హిందీ, ఆంగ్లభాషల్లో వ్యాఖ్యాతగా కార్యక్రమాలు నిర్వహించానని చీఫ్ జస్టిస్ తెలిపారు. ఆకాశవాణి వార్తలు చదువుతున్నది అంటూ ప్రముఖ న్యూస్ ప్రెజంటర్లు దేవకీ నందన్‌పాండే,పమేలా సింగ్, లోతికా రత్నం వంటి వారు చదువుతుంటే ఆసక్తిగా వినాలనిపించేదని ఆ గాత్రాలు మనం ఎప్పటికి మరువలేమన్నారు.


## బెంగాల్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యం

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



**కోల్‌కత్తా, అక్టోబరు 27:** పశ్చిమబెంగాల్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుచేయడమే తమకు ముందున్న పెద్ద లక్ష్యమని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. కోల్‌కత్తాలో పర్యటన సందర్భంగా బిజెపి శ్రేణులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ ప్రభుత్వం చొరబాట్లను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. తక్షణమే అరికట్టాలని కోరారు. బంగ్లాదేశ్‌నుంచి చొర బాట్లు, అవినీతి ఆగాలంటే 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిప్రభుత్వం ఏర్పాటుతోనే సాధ్యమన్నారు. బెంగాల్‌లో మహిళలకు భద్రత లేదని చెప్పడానికి సందేశ్‌ఖాళీ హింస, ఆర్జీకర్ ఆసుపత్రి సంఘటనలే నిదర్శనమన్నారు. బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు అక్రమ వలసలు పెర గడం వల్ల దేశంలో శాంతిభద్రతలకు విగాతం కలుగుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆందోళన వ్యక్తం చేసారు. అక్రమ చొరబాట్లను ఆపినపుడే పశ్చిమబెంగాల్‌లో శాంతి నెలకొంటుం దన్నారు. అక్రమ వలసలు ఇండో బంగ్లా శాంతిని భగ్నం చేస్తాయని వీటిని నివారించాలంటే బెంగాల్ ప్రజలు 2026 ఎన్నికల్లో బిజెపిని గెలిపిం చాలని మా ప్రభుత్వం మాత్రమే అక్రమ వలసలను నిరోధించగలదని అమిత్‌షా పేర్కొన్నారు. బెంగాల్‌లో శాంతిని నెలకొల్పేందుకు ల్యాండ్ పోర్టులు ముఖ్యమన్నారు. ఇరుదేశాల మధ్య కనెక్టివిటీనిసంబంధాలు మెరుగుపరచడంలో ఈ రేవులు కీలకపాత్ర పోషిస్తాయని, వాణిజ్య సంబంధాలు మెరుగుపరుస్తాయన్నారు. బెంగాల్ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం దోచుకుంటున్నదన్నారు.గత పదేళ్లలో కేంద్రం 56వేల కోట్ల నిధులను రాష్ట్రానికి ఇచ్చిందన్నారు. పశ్చిమబెంగాల్‌లోని భారత్ బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని పెట్రాపోల్ ల్యాండ్‌పోర్టులో కొత్త ప్యాసింజర్‌టర్మినల్ భవనం, కార్గోగేట్‌ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. పెట్రాపోల్ ల్యాండ్ పోర్టువద్ద ట్మెనల్ భవన నిర్మాణానికి సుమారు రూ.500 కోట్లు వెచ్చించారు.

## దీపావళి తర్వాతే జార్ఖండ్‌లో మోడీ ప్రచారం



**రాంచి, అక్టోబరు 27:** జార్ఖండ్‌లోజరిగే అసెంబ్లీ ఎన్నికలకు దీపావళి తర్వాతనుంచే ప్రధానిమోడీ ఎన్నికల ప్రచారం షురూచేస్తారని బిజెపి చెపుతోంది. నవంబరు ఒకటినుంచి నవంబరు 10వరకూ ఎన్నికల ర్యాలీలకోసం ప్రధాని మోడీతో సహా అందరు స్టార్ క్యాంపెయినర్లకు సమయం కేటాయించాలని పార్టీ సన్నాహాలు చేస్తోంది. జార్ఖండ్‌లో దీపావళి తర్వాత బజిపి స్టార్ క్యాంపెయినర్ ప్రధానిమోడీ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాలు ఎన్నికల ర్యాలీలు జరుగుతాయి. ప్రధానమంత్రి ఆరు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొనేలా బిజెపి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. పార్టీలోని ఆరు సంస్థాగత విభాగాల్లోను ప్రధాని ఎన్నికల సభలను నిర్వహించేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. కొంతకాలం క్రితమేప్రధానిమోడీ రాష్ట్రంలో రెండుర్యాలీలు నిర్వహించారు. గడచిన నవంబరు 15న జంషెడ్‌పూర్‌లో ప్రధాని మోడీ తన మొదటి ర్యాలీ నిర్వహించారు. రెండో ర్యాలీ అక్టోబరు రెండున హజారీబాగ్‌లో జరిగింది. బిజెపి పరివర్తన్ యా త్రను ఆయన రాష్ట్రంలో ముగించారు. బిజెపి అగ్రనేత అమితషా సాహిబ్‌గంజ్, గిరిడిలో ఎన్నికల ర్యాలీల్లో పాల్గొన్నారు.రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగం అవినీతి బంగ్లాదేశ్ చొరబాట్లు వంటి వివిధ సమస్యలు ప్రధాని మోడీ అమిత్‌షాల ప్రచారాస్త్రాలుగా ఉండనున్నాయని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. దీనితోపాటు పేపర్ లీక్ ఉదంతం కూడా ఎన్నికల్లో ప్రధాన అంశంగా ఉంది.

## మహారాష్ట్రలో కాంగ్రెస్ మూడో జాబితా విడుదల

### 16 మందితో కలిపి మొత్తం 85 మంది అభ్యర్థుల వెల్లడి



**ముంబయి, అక్టోబరు 27:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలంటే దేశవ్యాప్తంగా అందరి ఫోకస్ ఇక్కడే ఉంటుంది. రాష్ట్రంలోని మహావికాస్ అగాఢి, మహాయుతి పార్టీలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తమతమ అభ్యర్థులను ఇప్పటికే ప్రకటించేసాయి. కాంగ్రెస్ పార్టీ తమ తరపున పోటీచేసే అభ్యర్థులమూడోజాబితాను విడుదలచేసింది. ఈ జాబితాలో16 మంది అభ్యర్థులపేర్లను ప్రకటించారు. మొత్తం మూడుజాబితాలతో కలిపి కాంగ్రెస్ ఇప్పటివరకూ 87 మంది అభ్యర్థుల పేర్లను వెల్లడించింది. మూడో జాబితాలో డిగ్రాస్ నుంచి మాణిక్‌రావ్ ఠాక్రే పోటీలో ఉన్నారు. బాంద్రా వెస్ట్‌నుంచి ఆసిఫ్‌జకారియా, అంధేరి వెస్ట్‌నుంచి సచిన్ సావంత్‌లకు పార్టీ టికెట్లు ఇచ్చింది. మాలెగాంవ్ సెంట్రల్‌నుంచి కాంగ్రెస్ ఎజాజ్‌బేగ్‌కు ఛాన్స్ ఇచ్చింది. సమాజ్‌వాదీపార్టీ ఈ సీటుకోసం పట్టుబడుతోంది.గతంలో కాంగ్రెస్ తన జాబితాలో 23 మంది అభ్యర్థులపేర్లను ప్రకటించగా తొలిజాబితాలో 48 మందిని ప్రకటించింది. మరోవైపు ఎంవిఎ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకానికి సంబంధించి, ఫార్ములా ప్రకటించింది. థాకరే శివసేన, కాంగ్రెస్, ఎన్సీపీ శరద్‌చెరో 85 స్థానాల్లో పోటీ చేస్తాయి,కొన్ని సీట్ల విషయంలో ఇంకా ప్రతిష్టంభన నెలకొంది. మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబరు 20న జరుగుతుంది. ఓట్ల లెక్కింపు అదేనెల 23న జరిపి ఫలితాలు కూడా అదేరోజు వెల్లడిస్తారు.

## క్షీణిస్తున్న ఖమైనీ ఆరోగ్యం.. వారసత్వ పగ్గాలపై మెజ్తాబా పేరు..



**టెహ్రాన్, అక్టోబరు 27:** ఇరాన్ దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ యుద్ధవిమానాలతో విరుచుకుడుతున్న క్రమంలో ఇపుడు ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనికి సంబంధించిన ఆరోగ్య సమాచారం వెలుగులోకి వచ్చింది. ఆయన ఆరోగ్యపరిస్థితి విషమించిందన్న ప్రచారం భారీగా సాగుతోంది. వారసుడిగా ఎవరు బాధ్యతలు స్వీకరిస్తారనేదానిపై చర్చలుజరుగుతున్నట్లు సమాచారం. 1989లో రుహోల్లా ఖొమైనీ మృతి తర్వాత ఆ దేశ సుప్రీం లీడర్‌గా అలీఖమేనీ బాధ్యతలుచేపట్టారు. ఆయనకు ప్రస్తుతం 85 ఏళ్లు. వాస్తవానికి ఆయన వారసుడిగా భావించినిబ్రహీం రైసీ ఇటీవల హెలికాప్టర్‌ప్రమాదంలో మరణించారు. దీనితో ఖమేనీ తర్వాత ఎవరు అనే చర్చ రాజుకుంది. తాజాగా ఆలిఖమేని రెండోకుమారుడు మెజ్తాబా(55) వారసుడిగా బాధ్యతలు స్వీకరించవచ్చని అంతర్జాతీయ మీడియా కోడై కూస్తోంది. ఇజ్రాయెల్ ప్రతీకార దాడులకు ఎలా స్పందించాలనే దానిపై జరుగుతున్న చర్చల సమయంలో ప్రచారం మొదలయింది. దీనిపై ఇరాన్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత రాలేదు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేపట్టిన దాడులపై స్పందించిన ఖమేనీ ఇరాన్ సత్తాను ఇజ్రాయెల్‌కు చూపించాలని, ప్రజలు దేశానికి మేలుజరిగే అనువైన మార్గం అధికారులే నిర్ణయించాలని ఖమేనీ అన్నారు. ఇజ్రాయెల్‌చేస్తున్న దారుణ చర్యలను తక్కువచేసి చూడవద్దనిఅదే సమయంలో అతిగా భావించవద్దని చెప్పారని సమాచారం. టెహ్రాన్ తోపాటు ఇలామ్, కుజెస్థాన్‌ప్రావిన్సుల్లోని 20 లక్ష్యాలపై ఇజ్రాయెల్‌దళాలు దాడులుచేసాయి. ఇరాన్ గగనతల రక్షణ వ్యవస్థలే లక్ష్యంగా 100 యుద్ధవిమానాలు, డ్రోన్లతో అక్కడి క్షిపణి డ్రోన్ వ్యవస్థలకు భారీ నష్టం కలిగించినట్లు ఇజ్రాయెల్ ఐడిఎఫ్‌ప్రకటించుకున్న సంగతి తెలిసిందే. అలాగే దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయల్ రాజధాని సమీపంలో ఉగ్రదాడి జరిగింది. టెల్ అవీవ్‌దగ్గర ఒకబస్టాండ్‌లోకి ట్రక్కుదూసుకువచ్చి పలు వాహనాలను ఢీకొన్నది. సుమారు 35 మంది గాయపడగా పలువురు విషమపరిస్థితిలో ఉన్నారు. గిల్లాట్‌బేస్ బయట జరిగిన ఈచర్యతో అక్కడే ఉన్న సాయుధ బలగాలు ట్రక్కుడ్రైవర్‌ను మట్టుబెట్టాయి.



## మెక్సికోలో ఘోర ప్రమాదం

### 19 మంది మృతి, ఆరుగురికి తీవ్రగాయాలు

**మెక్సికోసిటీ, అక్టోబరు 27:** మెక్సికోలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో 19మంది మృతిచెందారు. మెక్సికోలోని సెంట్రల్ స్టేట్ జకాటెకాస్‌లోని హైవేపై ఒక బస్సు ప్రమాదానికి గురైందని స్థానిక అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో 19మంది అక్కడికక్కడే మృతి చెందగా మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ప్రయాణీకులతో వెళుతున్న ఈ బస్సు మక్కా వెళుతున్న ట్రాక్టర్‌ను వెనుకనుంచి ఢీకొంది. వెంటనే బస్సు, ట్రాక్టర్ రెండూ కూడా కాలువలో పడిపోయాయి. జకాటెకాస్ గవర్నర్ డేవిడ మాన్రియల్ ప్రమాదంలో ముందు 24 మంది మృతి చెందారని చెపితే రాష్ట్ర అటార్నీ జనరల్ కార్యాలయం తర్వాత ఈ ఘటనలో 19 మంది మాత్రమే మరణించారని, ఆరుగురు గాయపడినట్లు వెల్లడించింది.

స్థానిక ప్రభుత్వ అధికారి మాట్లాడుతూ ప్రమాదం దరిమిలా కాలువలో నుంచి మృతదేహాలను వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. అటార్నిజనరల్ కార్యాలయం వివరాల ప్రకారం ప్రమాదానికి గురైన బస్సు యుఎస్ మెక్సికో సరిహద్దులోని చివావా రాష్ట్రంలోని క్యూడాడ్ జువార్జ అనే నగరానికి వెళుతున్నట్లు తేలింది.



## ట్రామీ తుఫాన్‌తో ఫిలిప్పీన్స్ అతలాకుతలం

### 130కి చేరిన మృతుల సంఖ్య

**మనీలా, అక్టోబరు 27:** ఫిలిప్పీన్స్‌లో ట్రామీ తుఫాను బీభత్సం సృష్టించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడ్డాయి. జలమయమైన పలు ప్రాంతాలకు ప్రధాన భూభాగంతో సంబంధాలు తెగిపోయాయి. టెలిఫోన్ లైన్లు ధ్వంసమయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పలు ప్రాంతాలు అంధకారంతో మగ్గుతున్నాయి. అయితే, ఈ పరిస్థితి సహాయక చర్యలకు కూడా ఆటంకంగా మారింది. ట్రామీ ప్రభావంతో వరదల్లో కొట్టుకుపోయి కొందరు, కొండచరియలు విరిగిపడి మరికొందరు, విద్యుత్ షాక్ తదితర ప్రమాదాలతో ఇంకొందరు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటివరకు ట్రామీ కారణంగా మరిణించిన వారి సంఖ్య 130కి చేరింది. పలువులు గల్లంతయ్యారు. లక్షలాది మంది ఇళ్లు, వాకిళ్లు కోల్పోయి నిరాశ్రయులయ్యారు. ఈ ప్రకృతి విపత్తు తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వం సహాయక చర్యలు వేగవంతం చేసింది. పలు ప్రాంతాల్లో దాదాపు 10 అడుగుల బురదమట్టి పేరుకుపోయింది. బండరాళ్లు, శిథిలాలు గుట్టల్లా పోగయ్యాయి. ఆ బురద, శిథిలాలను తొలగిస్తూ తప్పిపోయిన వారి కోసం వెతుకుతున్నారు. దాంతో శవాలు బయట పడుతున్న దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి.

## గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు: 45 మంది మృతి



**టెల్‌అవీవ్, అక్టోబరు 27:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. తాజాగా ఇజ్రాయెల్ దళాలు ఉత్తర గాజాపై విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో సుమారు 45 మంది మృతి చెందినట్లు సమాచారం. ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో ఆరు భవనాలపై ఇజ్రాయెల్ దళాలు దాడులు చేశాయి. ఈ దాడుల్లో 35 మంది మృతి చెందారు. అదేవిధంగా ఓ ఇంటిపై జరిగిన మరో దాడిలో 10 మంది మృతి చెందగా.. అనేకమంది గాయపడినట్లు తెలుస్తోంది. తాజా దాడులపై కౌన్సిల్ ఆన్ అమెరికన్ ఇస్లామిక్ రిలేషన్స్ (సిఎఐఆర్) స్పందించింది. గాజాపై దాడులను విరమించి, సాధారణ పౌరుల ప్రాణాలు కాపాడాలని అమెరికాను కోరింది. ఈ దాడులను ఐడిఎఫ్ సైతం ధ్రువీకరించింది. హమాస్ కమాండ్ సెంటర్ లక్ష్యంగా ఈ దాడులు చేసినట్లు తెలిపింది. మరోవైపు.. ఈ దాడులను జోర్డాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించింది. 'ఈ దాడులు అంతర్జాతీయ మానవతా చట్టాలకు కఠోరమైన సవాలు. అమాయక పౌరులు లక్ష్యంగా దాడులు చేయడం దారుణం' అని ఎక్స్ వేదికగా పేర్కొంది. మరోవైపు బీరూట్ దక్షిణ శివారు ప్రాంతాల్లోని రెండు భవనాలను ఖాళీ చేయాలని లెబనాన్ నివాసితులకు ఇజ్రాయెల్ దళాలు సూచించాయి. ఆ ప్రాంతం లక్ష్యంగా వైమానిక దాడులు చేయనున్నట్లు తెలిపాయి.

## సల్మాన్ బహిరంగ క్షమాపణ చెపితే సరిపోతుంది

### రైతునేత రాకేశ్ తికాయత్ సూచన



**ముంబయి, అక్టోబరు 27:** బాలివుడ్‌స్టార్ హీరో సల్మాన్‌ఖాన్‌కు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ నుంచి వస్తున్న బెదిరింపుల క్రమంలో రైతు నాయకుడు రాకేశ్ తికాయత్ మాట్లాడుతూ బిష్ణోయ్ తెగకు బహిరంగ క్షమాపణలు చెపితే ప్రమాదం తప్పేఅవకాశం ఉంటుందని అన్నారు. బిష్ణోయ్ తెగతో సల్మాన్‌కు ఎప్పటినుంచో వివాదం నడుస్తోందని, ఇదొక వ్యక్తి సమస్యకాదని, ఒక తెగ నమ్మకాలకు సంబంధించినదని అందుకే సల్మాన్ ఇప్పటికైనా బిష్ణోయ్‌లకు సంబంధించి ఏదైనా ఆలయానికి వెళ్లి గతంలో తానుచేసిన తప్పునకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి. దీనివల్ల వారిలో ఆయనపై ఉన్న కోపం పోతుందని, లేదంటే ఈ సమస్య ఆగదని ఆయన ప్రాణాలకు ముప్పుతెస్తుందని తికాయత్ ఆందోళన వ్యక్తంచేసారు. లారెన్స్ గ్యాంగ్ దుర్మార్గులని జైల్లో ఉండి అంతా నడిపిస్తున్నారన్నారు. ఆతడు ఎప్పుడు ఎవరికి ఏరకంగా హాని తలపెడతాడో తెలియదని క్షమాపణ కోరితే విభేదాలు సమసిపోయి ప్రశాంతంగా ఉండవచ్చని సల్మాన్‌కు సూచించారు. కృష్ణజింకలను వేటాడిన కేసు నేపథ్యంలో ఇప్పటికే లారెన్స్ గ్యాంగ్‌నుంచి సల్మాన్‌కు బెదిరింపులు వస్తున్నాయని తెలిసిందే. బాంద్రాలోని గెలాక్సీ అపార్టుమెంట్ వద్ద ఇద్దరు వ్యక్తులు కాల్పులుజరిపారు.

ఇటీవల ఎన్సీపీనేత బాబా సిద్ధికీ దారుణ హత్యకు గురయ్యారు. మేమే చేసామని లారెన్స్ ముఠా ప్రకటించుకుంది. సల్మాన్ నివాసం వద్ద మహా రాష్ట్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. ఇపుడు సల్మాన్ బుల్లెట్ ప్రూఫ్ కారు కొనుగోలు చేసాడు. సల్మాన్ తండ్రి సలీమ్‌ఖాన్ మాట్లాడుతూ బొద్దింకలను చంపడం కూడా సల్మాన్‌కు తెలియదని, జంతువులను ప్రేమిస్తాడని, క్షమాపణ చెపితే తప్పుచేసినట్లు అంగీకరించినట్లేనని వ్యాఖ్యానించడంతో మరింత ఉద్రిక్తతలు పెరిగాయి.

## బాంద్రా స్టేషన్‌లో తొక్కిసలాట

### తొమ్మిది మందికి తీవ్ర గాయాలు

**బాంద్రా టెర్మినస్(ముంబయి), అక్టోబరు 27:** దీపావళి పండుగ కోసం జనం సొంతూళ్లకు వెళ్లేందుకు రైల్వే స్టేషన్లకు పోటెత్తారు. మహారాష్ట్ర రాజధాని ముంబయిలోని రైల్వేస్టేషన్లు క్రిక్కిరిసిపోయాయి. దాంతో ముంబయిలోని బాంద్రా టెర్మినస్‌లో ఆదివారం ఉదయం భారీ తొక్కిసలాట జరిగింది. ఈఘటనలో తొమ్మిది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. వందలాదిమంది ప్రయాణీకులు బాంద్రా టెర్మినస్‌లోని ప్లాట్‌ఫామ్ నంబర్‌వన్‌పై వేచి ఉండగా బాంద్రానుంచి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు వెళ్లాల్సిన నంబరు 22921 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫామ్ మీదికి వచ్చింది.

దాంతో జనం ఒక్కసారిగా రైలు ఎక్కేందుకు పరుగులు తీసారు. దాంతో తొక్కిసలాట జరిగింది. ఈ తెల్లవారుఝామున 5.56 గంటలకు ఈ సంఘటన జరిగింది. తీవ్రంగా గాయపడిన తొమ్మిదిమందిని రైల్వే భద్రతా సిబ్బంది, జనరల్ పోలీసులు హుటా హుటిన సమీప ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గాయపడిన వారిలో ఒకరిద్దరి ఆరోగ్యపరిస్థితి విషమంగా ఉంది. ప్లాట్‌ఫామ్ నంబర్‌వన్‌పై ప్రయాణీకులు పోటెత్తడం, గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ అక్కడికి రాగానే తోపులాట జరిగిన విడియోలు ఎకుకవ సంఖ్యలో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో ప్రయాణీకుల్లో మరింత అలజడి చోటుచేసుకుంది.

## కాన్పూర్‌లో శవమై తేలిన ఢిల్లీ బిజినెస్‌మెన్ భార్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** కాన్పూర్‌లో ఒక మేజిస్ట్రేట్ బంగ్లా సమీపంలో ఒక మహిళ మృతదేహానిన బయటపడటం తీవ్ర కలకలం సృష్టించింది. సదరు మహిళ ఢిల్లీ వ్యాపారవేత్త భార్యగా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో ఆమెను హత్యచేసిన జిమ్‌ట్రైనర్‌ను పోలీసులు అరెస్టుచేసారు. నార్త్‌కాన్పూర్ డిసిపి శ్రవణకుమార్‌సింగ్ మాట్లాడుతూ కాన్పూర్‌లోని రాయ్ పూర్వాలో ఉన్న ఒక మేజిస్ట్రేట్ ఇంటివద్ద తాజాగా ఓ పనికోసం తవ్వకాలు చేపట్టారు. ఈ సందర్భంగానే ఒక మహిళ మృతదేహం కనిపించింది. పోస్టుమార్టం చేయగా ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త భార్య ఏక్తాగా గుర్తించామని, అయితే ఏక్తా కనిపించడంలేదని భర్త గత జూన్‌లో పోలీస్ ఫిర్యాదు చేసారని కేసు నమోదుచేసినట్లు తెలిపారు. జిమ్‌ట్రైనర్‌తో ఆమెకు పరిచయం ఉన్నట్లు గుర్తించామని, పోలీసుల దర్యాప్తులో భాగంగా అతడే ఆమెను హత్య చేసినట్లు నిందితుడు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఏక్తాజూన్ నాలుగో తేదీన నిందితుడు విమల్‌సోనీని కలిసేందుకు జిమ్‌కు వచ్చింది. విమల్‌సోనికి పెళ్లి నిశ్చయం అయినట్లు తెలుసుకుంది. దీనితో వీరిమధ్య వాగ్వాదంజరిగింది. ఇద్దరుకలిసి కారులో బయటకు వెళ్లారు. అప్పటికీ కొనసాగడంతో ఆగ్రహానికి లోనైన విమల్ ఆమెను తలపై కొట్టడంతో స్పృహకోల్పోయింది. తర్వాత ఆమెను హత్యచేసి అక్కడ పాతిపెట్టినట్లు అంగీకరించాడని డిసిపి తెలిపారు. నిందితుడివద్ద ఫోన్ లేకపోవడంతో దర్యాప్తు ఆలస్యం అయిందని, ఇదే సమయంలో మహిళ ధరించినాభరణాలు ఆతడు తీసుకున్నాడా లేదా అనేది నిర్ధారణ జరగాలని, అసలు వీరి పరిచయంపైనా వివరాలు సేకరించాల్సి ఉందని డిసిపి తెలిపారు.

## పంజాబ్ సిఎం గద్దె దిగిపోతే రెండు రోజుల్లో కర్షకుల సమస్యలకు చెక్ : కేంద్రమంత్రి రవ్‌నీత్ సింగ్‌బిట్టూ



**చండీగఢ్, అక్టోబరు 27:** పంజాబ్‌లో రైతుల నిరసనలకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వమే కారణమని కేంద్ర మంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూ ఆరోపించారు. సిఎం భగవంత్‌సింగ్ మాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేస్తే రైతుల సమస్యలు రెండు రోజుల్లో పరిష్కారమవుతాయని అన్నారు. బిజెపి నాయకుడైన కేంద్రమంత్రి రవ్‌నీత్‌సింగ్ బిట్టూ శనివారం ఎఎన్‌ఐతో మాట్లాడారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, ఆ పార్టీ నేత రాఘవ్‌చద్దా పంజాబ్ ప్రజలకు శత్రువులని విమర్శించారు. పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా రైతుల సమస్యను సృష్టించిందని ఆరోపించారు. ఈ సమస్య రైతులవైపు నుంచి లేదా కేంద్ర ప్రభుత్వంనుంచి కాదన్నారు. కాగా, కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కు పంటలను సేకరించేందుకు కేంద్రం రెండునెలలకిందటే రూ.44,000కోట్లు విడుదల చేసిందని మంత్రి రవ్‌నీత్ సింగ్ బిట్టూ తెలిపారు. అయితే పంజాబ్‌కు శత్రువులైన అర వింద్ కేజ్రీవాల్, రాఘవ్ చద్దా వంటి వ్యక్తులు అక్కడ పట్టు కలిగి ఉన్నారని విమర్శించారు. పంటలను సేకరించేందుకు అధికారులకు ఆదేశాలు జారీచేయడం లేదని మండిపడ్డారు. 'గవర్నర్‌ను కలుస్తాం. ముఖ్యమంత్రి (భగవంత్‌సింగ్ మాన్)రాజీనామా చేస్తే,ఈ సమస్య రెండు రోజు ల్లో పరిష్కారమవుతుంది'అనిఅన్నారు. మరోవైపు వరి సేకరణతో సహా పలుడిమాండ్లకోసం రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలకు వ్యతిరేకంగా తమ నిరసనలు కొనసాగుతాయని పంజాబ్ రైతులు స్పష్టం చేశారు.

## ఇంధన తయారీ కేంద్రాలే టార్గెట్.. ఇరాన్‌పై ఇజ్రాయెల్ కీలకదాడులు





**జెరూసలేం, అక్టోబరు 27:** ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు శనివారం తెల్లవారుజామున జరిపిన దాడుల్లో ఇరాన్ క్షిపణి కార్యక్రమాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. ఆ దేశ క్షిపణుల్లో వినియోగించే ఘన ఇంధన మిశ్రమాన్ని తయారుచేసే డజనుకుపైగా ప్రదేశాలను ధ్వంసం చేశాయి. ఇక్కడి పరికరాలను ఇరాన్ సొంతంగా తయారుచేయలేదు. వీటిని చైనా లేదా మరేదైనా దేశం నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. టెహ్రాన్‌లోని అణుశక్తి కేంద్రానికి రక్షణగా ఉన్న ఎస్-300 గగనతల రక్షణ వ్యవస్థను కూడా దారుణంగా దెబ్బతీసినట్లు సమాచారం. ఇక పర్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో డ్రోన్ల తయారీ యూనిట్‌ను ధ్వంసం చేశాయి. అరబ్‌కు చెందిన ఎల్సా కథనం ప్రకారం ఖైబర్, హాజ్ ఖాసీం బాలిస్టిక్ మిసైల్స్‌లో వినియోగించే ఘన ఇంధనాన్ని తయారుచేసే కర్మాగారం పూర్తిగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. ఇవే క్షిపణులను ఇజ్రాయెల్‌పై దాడికి గతంలో ఇరాన్ వినియోగించింది. ఈ కర్మాగారం ఇరాన్ మిసైల్ ప్రోగ్రామ్‌కు వెన్నెముకగా భావిస్తారు. దాడి దెబ్బకు ఆది పనికిరాకుండా పోయింది. ఇక్కడ దాదాపు 20 హెవీ ఫ్యూయల్ మిక్సర్లు ధ్వంసమయ్యాయి. ఒక్కోదాని ఖరీదు 2 మిలియన్ డాలర్ల వరకు ఉంటుందని అంచనా. ఇక్కడ ఆ మిక్సర్లను తిరిగి అమర్చాలంటే కనీసం యేడాది సమయం పడుతుందని ఎల్సా కథనంలో పేర్కొంది. ఉత్పత్తి పాత స్థితికి చేరాలంటే మాత్రం రెండేళ్లు పట్టొచ్చని తెలిపింది. మరోవైపు పర్చిన్‌సహా మరోచోట బాలిస్టిక్ మిసైల్ కాంప్లెక్సులు దెబ్బతిన్నట్లు ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించిన ఐరాస ఆయుధ ఇన్‌స్పెక్టర్ డేవిడ్ అల్బర్ట్, డెకర్ ఎవలెంత్ అనే సిఎన్ఎ పరిశోధకుడు పేర్కొన్నారు.

పర్చిన్ మిలిటరీ కాంప్లెక్స్‌లో మూడు భవనాలు దెబ్బతిన్నట్లు గుర్తించా మన్నారు. ఈ ఘన ఇంధన మిక్సర్‌ను తయారీ, ఎగుమతి చేయడంపై ఆంక్షలు ఉన్నాయి. ఈ మిక్సర్లను ఇరాన్ భారీగా సొమ్ము వెచ్చించి దిగుమతి చేసుకొంది. దీంతో ఇరాన్ పెద్ద మొత్తంలో క్షిపణులు తయారుచేసే సామర్థ్యంపై దెబ్బపడినట్టయిందని ఆనిపుణులు పేర్కొన్నారు.



## మహిళలకు ఆర్థిక స్వావలంబన ప్రభుత్వ లక్ష్యం

### ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు: డిప్యూటీ సీఎం భట్టి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలదొక్కుకోవడమే లక్ష్యంగా ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక, ఇందన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్, అదనపు కలెక్టర్ డా.పీ.శ్రీజలతో కలిసి కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన బస్‌స్టాప్ షెల్టర్, స్త్రీ టీ స్టాల్, కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన లేడీస్ లాంజ్, ఉద్యోగుల భోజన శాఖ, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌లను ప్రారంభించారు. ఇందిరా మహిళా సంఘాల సభ్యులతో ఉపముఖ్యమంత్రి ముచ్చటించారు. మహిళా సంఘాలకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలు, వడ్డీ రుణాలతో ఎటువంటి వ్యాపారాలు చేస్తున్నారు .. లాభసాటిగా నడవడానికి తీసుకోవాల్సి న చర్యలు మొదలగు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ .. గత ప్రభుత్వ హయాంలో మహిళలకు వడ్డీ లేని రుణాలు బంద్ చేశారని, ఇందిరమ్మ రాజ్యం రాగానే మహిళలకు మరోసారి వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని పునఃప్రారంభించామని అన్నారు. వడ్డీ లేని రుణాలపై మహిళా సంఘాలకు సమాచారం అందించాలని, వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తుందని, మహిళా సంఘాల దగ్గర వసూలు చేయడానికి వీలు లేదని ఉపముఖ్యమంత్రి తెలిపారు. గతంలో మాదిరిగా మహిళా సంఘాలను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. స్వయం మహిళా సంఘాలచే క్యాంటీన్ ఏర్పాటు చేశామని, దీని వల్ల మహిళలు కొంత ఆదాయం సంపాదించాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకున్నదని అన్నారు. మహిళలను మహాలక్ష్మిగా కొలుస్తామని, స్త్రీలను గౌరవించుకునే విధంగా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 48 గంటల్లో ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, టికెట్ ఖర్చులను ప్రభుత్వమే ఆర్టీసీకు చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెల రూ.400ల కోట్లు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కొరకు చెల్లిస్తున్నామని తెలిపారు. ఇంట్లో వినియోగించే గ్యాస్ సిలిండర్‌కు సబ్సీడీపై రూ.500లకే సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం మహిళా సంఘాలకు రూ.20వేల కోట్లకు పైగా వడ్డీ లేని రుణాలు అందిస్తామని, దీనికి పూర్తి స్థాయిలో ప్రభుత్వమే వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. ప్రతి శాసనసభ నియోజకవర్గ పరిధిలో మహిళలకు ప్రత్యేకంగా చిన్న, చిన్న పరిశ్రమలు ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, స్థలం ఎంపిక జరుగుతుందని, అక్కడ రోడ్లు, కరెంటు, డ్రైన్ మొదలగు మౌళిక సదుపాయాలు ప్రభుత్వమే కల్పిస్తుందని అన్నారు. మహిళాసంఘాలు ఉత్పత్తి చేసే పరికరాలకు మార్కెట్ కూడా ప్రభుత్వమే కల్పించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ మహిళల అభివృద్ధి ఉండాలని అన్నారు. భవిష్యత్తులో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిలో కూడా మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తామని అన్నారు. మధిరలో ఇందిరా మహిళా డైరీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వానికి ఎక్కడ ఏ అవకాశం వచ్చినా మహిళలకు ఆదాయం సమకూర్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సుహాసిని, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు, సత్యనారాయణ, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఆర్‌డీవో సన్యాసయ్య, డీఆర్‌వో ఎం.రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జోగిపేటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

## రాష్ట్రవ్యాప్తంగా 75 ట్రామా కేంద్రాలు

### 15 నిమిషాల్లో క్షతగాత్రుల ప్రాణాలు కాపాడేలా చర్యలు

### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**జోగిపేట, అక్టోబరు 27, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకుగాను 75 ట్రౌమా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. పెరుగుతున్న రోడ్ల విస్తరణ, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో ప్రమాదాల బారిన పడ్డవారిని ప్రాణాలతో రక్షించే నిమిత్తం ఈ ట్రౌమా కేంద్రాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినపుడు సంఘటనా స్థలానికి పదిహేను నిమిషాల్లో చేరుకునేలా ట్రౌమా కేంద్రాల ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆదివారంనాడు జోగిపేలోని శ్రీ రామ ఫంక్షన్‌హాలులో ఏర్పాటుచేసిన జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రజలకు అవసరమైన పనులపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఏక కాలంలో రెండు లక్షల రుణాలు రైతులకు మాఫీ చేశామని, మిగతా వారికి కూడా త్వరలో సంపూర్ణంగా రుణమాఫీ జరుగుతుందని, ఇందులో ఎవరికి ఎలాంటి అపోహాలు అవసరం లేదని పేర్కొన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకోసం త్వరలో నియజకవర్గానికి 3500ల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా నిజమైన నిరుపేదలకు వీటిని అందిస్తామని అన్నారు. అలాగే బిసి కులగణన కూడా జరుగుతందన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్**

అందోలు నియోజకవర్గ అభివృద్ధిపై తనకు ఎప్పటికీ ప్రత్యేక ఫోకస్ ఉంటుందని, ఆమేరకే నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి కోట్లాది రూపాయలు మంజూరు చేయించటం జరిగిందన్నారు. అల్లాదుర్గం-మెటల్‌కుంట రోడ్డును జాతీయ రహదారిగా మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా అప్పట్లో తన హయాంలోనే నిర్మాణం జరిగిన సింగూరు కాలువల లైనింగ్ పనులకు రూ.158కోట్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, మండల పార్టీ అధ్యక్షులు బంటు శివరాజ్, రమేష్‌జోషి, దిగంబరరావు, నత్తి దశరథ్‌లతోపాటు జోగిపేట మున్సిపాటికి చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరిగే పరిస్థితులున్నా దిక్కెవరు?

### నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో భారీగా బహుళ అంతస్థుల భవనాలకు అనుమతులు

### 30, 40, 50, 59 అంతస్తుల నిర్మాణాలతో ఇబ్బందులు

### అయినా.. అనుమతులు ఇస్తున్న పురపాలక శాఖ

**హైదరాబాద్, అక్టోబరు 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహానగరంతో పాటు శివారు ప్రాంతాలలో బహుళ అంతస్థుల భవనాలు పుట్టు కొస్తున్నారు. బహుళ అంత స్థుల భవనాల నిర్మాణాల అనుమతుల విషయంలో పురపాలక శాఖ నిర్లక్ష్యంగా వహిస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలకు అనుమతులు ఇచ్చేముందు పరిసర ప్రాంతాల్లో పరిస్థితులను ఏమాత్రం పరిగణలోకి తీసుకోవడం లేదు. రవాణా, ట్రాఫిక్, డ్రైనేజీ, తాగునీరు, రహదారులతో పాటు తదితర మౌలిక సదుపాయాలను పరిగణలోకి తీసుకోకుండానే నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. ఈ నిర్మాణాలు పూర్తయి, ప్రజల రాకపోకల సాగిస్తుంటే తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న పరిస్థితులు ఉన్నాయి. మరోవైపు ఏదైనా నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు జరిగితే భారీగా ప్రాణనష్టంతో పాటు ఆస్తినష్టం జరిగే అవకాశం ఉంది. బహుళ అంతస్థుల భవనాలకు అనుమతులు ఇచ్చే ముందు ప్రజాప్రతినిధుల నాయకులు, ఉన్నతాధికారుల పైరవీలు కీలకంగా మారుతున్నాయి. ఈ క్రమంలో అధికారుల పర్యవేక్షలు కూడా ఏమాత్రం కనిపించడం లేదు. గతంలో శివారు ప్రాంతాలలో బహుళ అంస్థుల నిర్మాణాలకు అనుమతి ఇచ్చేవారు. గత కొద్ది రోజుల క్రితం సంబంధిత నిర్మాణ సంస్థ అధికారులకు లేఖ ఇవ్వగానే, పరిశీలించామని పేర్కొంటూ నగరంలో పెద్దలు నివాసం ఉండే ప్రాంతంలో నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. అసలే రద్దీగా ఉండే ప్రాంతంలో అనుమతులు ఎలా ఇచ్చారని ప్రజలు ప్రశ్నిస్తుంటే అధికారుల నుంచి సమాచారం ఉండదు.

ప్రజాప్రతినిధుల అండదండలు, అధికారుల మద్దతు ఉండాలేగానీ ఎక్కడైనా అనుమతులు ఇచ్చేందుకు పురపాలక శాఖ సిద్ధమవుతుంది. ఈ విషయంలో 30 అంతస్థుల నుంచి 100 అంతస్థుల వరకు అయినా సిద్ధమంటున్నారు. గడిచిన కొద్ది సంవత్సరాలు నగరంతో పాటు శివారు ప్రాంతాలలో 30 నుంచి 50 వరకు బహుళ అంతస్థుల నిర్మాణాలకు అనుమతులను పురపాలక శాఖ మంజూరు చేస్తుంది. పురపాలక శాఖ అనుమతులు మంజూరు చేస్తూ పోతుందే తప్ప ఒక్క భవనం వద్దకు వెళ్లి పరిశీలించిన దాఖలాలు లేవు. ఈ విషయంలో కింది స్థాయి అధికారుల నుంచి టౌన్‌ప్లాన్ విభాగంలో ఉన్న ఉన్నతాధికారుల వరకు ఒక్కటే మాట. అక్కడికి వెళ్లే ఇబ్బందులు వస్తాయి, మాకెందుకు అన్నట్లుగా వ్యవహరిస్తున్నామని అంటున్నారు. ఇక బహుళ అంతస్తుల భవనాలు నిర్మించే సమయంలో వాటి నాణ్యతను సంబంధిత బిల్డర్లు మాత్రమే పర్యవేక్షిస్తున్నారే తప్ప ప్రభుత్వం తరుపున ఒక్క అధికారిగానీ, ఏజెన్సీగానీ పర్యవేక్షించడం లేదు. దీంతో సంబంధిత బిల్డర్లు చెప్పిందే రైట్ రైట్ అంటున్నారు.

నగరంతో పాటు శివారు ప్రాంతాలోల నిర్మాణం జరుగుతున్న 30.. 40.. 50.. 59 అంతస్థుల భవనాల నిర్మాణం వల్ల స్థానికంగా ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా ట్రాఫిక్‌తో చాలా ఇబ్బందులు పడుతన్నామని అంటున్నారు. ఈ విషయంలో అధికారులు పట్టించుకోవడం లేదని, వీటితో పాటు ఏమైనా ప్రమాదం జరిగే తమకు రక్షణ ఎవరు అంటూ ప్రశ్నిస్తున్నారు. గడిచిన ఒక్క సంవత్సరంలో 30 అంతస్తులవి 10 భవనాలు, 30 నుంచి 40 అంతస్థుల భవనాలు ఆరు ఉండగా, 50 అంతస్తులకు సంబంధించి ఇద్దరికి అనుమతులు ఇచ్చినట్లు తెలిసింది. అత్యంత రద్దీగా ఉండే గచ్చిబౌలిలో 50 అంతస్థుల భవనానికి అనుమతులు ఇచ్చారు. ఇప్పటికే హైటెక్‌సిటీ కారిడార్‌లో ట్రాఫిక్‌తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీటిని పట్టించుకోకుండా పురపాలక శాఖ ఈ పరిసర ప్రాంతాలలో బహుళ అంతస్థుల భవనాలకు అనుమతులు జారీ చేస్తుంది. ఇక వీటితో పాటు బంజరాహిల్స్‌లో కూడా అనుమతులు ఇచ్చేందుకు సైతం అంటున్నారు. ఇప్పటికే ఒక సంస్థకు అనుమతి జారీ చేయడంపై పలువురు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. పురపాలక శాఖ ఇవేవి పట్టించుకోకుండానే అనుమతులు ఇచ్చింది. బహుళ అంతస్థుల భవన నిర్మాణాల కారణంగా సమీప ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఏదైనా ఇబ్బంది తలెత్తితే దిక్కెవరు అంటూ ప్రశ్నిస్తున్నారు. అనుమతులు ఇచ్చే ముందు స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోని, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించిన తరువాతే అనుమతులు ఇవ్వాలని ప్రజలు కోరారు. పుప్పాలగూడ పరిసర ప్రాంతాలలో 48,55,59 అంతస్థులలో నిర్మాణాలకు అనుమతులు ఉండగా, కోకాపేటలో 50,54,57,58 అంతస్థులలో నిర్మాణాలు జరుగుతున్నాయి. శేరిలింగంపల్లిలో 50 అంతస్తులలో భవనాలకు సంబంధించిన నిర్మాణాలు జరగుతున్నాయి. ఈ భవనాలు వచ్చే రెండు మూడు సంవత్సరాలలో అందుబాటులోకి రానున్నాయి. ఈ భవనాల నిర్మాణలు పూర్తయితే రానున్న రోజుల్లో ప్రజలు మరిన్ని ఇబ్బందులు తప్పేలా లేవు.

# స్థానిక వస్తువుల వినియోగంతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం

### చిరు వ్యాపారులకు ఉపాధి కలుగుతుంది

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 27, ప్రభాతవార్త:** స్థానికంగా తయారైన వస్తువులను వినియోగించడం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత బలో పేతం అవడంతోపాటు చిరువ్యాపారులకు ఉపాధి కలుగుతుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. స్వదేశీ జాగరణ్ మంచ్ మరియూ స్వావలంబి భారత్ అభియాన్ ఆధ్వర్యంలో పీపుల్స్ ప్లాజాలో నిర్వహిస్తున్న స్వదేశీ మేళా కార్యక్రమం ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. స్వదేశీ జాగరణ్ మంచ్ అఖిల భారత సహ సంఘటక్ సతీష్ జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధిని పెంచడంతో పాటు స్థానికంగా తయారయ్యే వస్తువులకు అపరిమిత మార్కెట్ సౌకర్యాలు కల్పించి తెలంగాణా ఔన్నత్యాన్ని చాటే విధంగా అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. భావజాలానికి సంబంధం లేకుండా స్వదేశీ జాగరణ్ మంచ్ మరియూ స్వావలంబి భారత్ అభియాన్ స్వదేశీ ఉత్పత్తుల ప్రాచుర్యం కోసం నిర్వహిస్తున్న స్వదేశీ మేళా కార్యక్రమాన్ని తాను అభినందిస్తున్నానని, భవిష్యత్‌లో స్వదేశీ ఉత్పత్తుల వినిమయం పెంచడం కోసం వీరు చేసే ఏ కార్యక్రమానికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఈ సందర్భంగా వారిని మంత్రి జూపల్లి అభినందించారు.

స్వదేశీ జాగరణ్ మంచ్ అఖిల భారత సహ సంఘటక్ సతీష్ జీ మాట్లాడుతూ వోకల్ ఫర్ లోకల్ నినాద స్ఫూర్తితో స్వదేశీ జాగరణ్ మంచ్, స్వావలంబి భారత అభియాన్ స్వదేశీ ఉత్పత్తుల ప్రాచుర్యాన్ని దేశ వ్యాప్తంగా ఒక మహా ఉద్యమంగా నిర్వహిస్తుందని, స్వదేశీ మేళా ద్వారా స్థానిక ఉత్పత్తుల గొప్పదనాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఒక రాష్ట్రంలోని స్థానిక ఉత్పత్తులను మరొక రాష్ట్రానికి స్టాల్స్ ద్వారా పరిచయం చేయడం వల్ల వ్యాపార విస్తరణ తో పాటు స్థానిక వ్యాపారస్తులకు అమిత మైన ప్రోత్సాహం కలుగుతుందని అన్నారు. స్థానిక వస్తు వినిమయాన్ని పెంచే విధంగా కృషి చేస్తూనే అంతర్జాతీయ వేదికలపై భారత దేశ పారిశ్రామిక వేత్తలకు విధాన పరమైన నిర్ణయాల వలన జరిగే నష్టాన్ని ముందుగానే అంచనా వేసి ప్రభుత్వాలకు విన్నవించడం ద్వారా దేశ ప్రయోజనాల రక్షణకు కూడా స్వదేశీ జాగరణ్ మంచ్ కృషి చేస్తుందని అన్నారు. స్వదేశీ మేళా కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా కాశ్మీర్ మొదలుకుని రాజస్థాన్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి స్వదేశీ ఉత్పత్తులతో కూడిన 350స్టాల్స్ ఏర్పాటు చేసారు. ఈ స్టాల్స్ ద్వారా తెలంగాణా రాష్ట్ర ప్రజల కు దేశ వ్యాప్తంగా ఉన్న అనేక స్వదేశీ స్థానిక ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకు వచ్చారు.

ఈ కార్యక్రమంలో దేవేంద్ర ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ తూళ్ల వీరేందర్ గౌడ్, స్వదేశీ జాగరణ్ ంచ్ డా.ఎస్.లింగమూర్తి, స్వదేశీ జాగరణ్ మంచ్ తెలంగాణా ప్రాంత కన్వీనర్ హరీష్ బాబు, స్వావలంబి భారత్ అభియాన్ ప్రాంత కన్వీనర్ రమేష్‌గౌడ్, స్వదేశీ మేళా కన్వీనర్ ఇంద్రసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ కట్టిన ఎస్టీపిలు కూడా మేమే కట్టామంటున్న సిఎం

### రుణమాఫీకి సర్కారు వద్ద డబ్బుల్లేవు..

### మూసీ పునరుజ్జీవానికి ఉన్నాయా?:

### మాజీ మంత్రి కెటిఆర్

**హైదరాబాద్ (నాచారం), అక్టోబరు 27, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన ఎస్టీపీలను తామే కట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకుంటున్నాడని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఎల్‌బీ నగర్ లో దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని నిర్మించామ న్నారు. ఢిల్లీకి మూటలు పంపేందుకే సీఎం మూసీని ముంగటే సుకున్నాడని కేటీఆర్ ఆరోపిం చారు. రుణమాఫీ, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవు కాని మూసీ పునరుజ్జీవనానికి డబ్బులున్నాయా అని కేటీఆర్ ఎద్దేవ చేశారు. నాచారంలోని ఎస్టీపీని ఆదివారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఇతర ఎమ్మెల్సీలతో కలిసి నాచారం ఎసీటీపీని పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచు కుంటుందని విమర్శించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, లూటిఫికేషన్‌కే వ్యతిరేకం అని చెప్పారు.

హైదరా బాద్ విశ్వనగరంగా ఎదగ డంలో తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసింద న్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథకంలో దూసుకెళు తుందన్నారు. పదేండ్ల పాటు ప్రణాళిక బద్దంగా ఒక్కో రంగాన్ని సరిదిద్దుకుంటూ వచ్చామని చెప్పారు.

ఇంటింటికి నీళ్లు ఇచ్చే తొలి రాష్ట్రంగా తెలంగాణను మార్చామని చెప్పారు. రూ. 3800 కోట్లతో ఎస్టీపీలను నిర్మించా మన్నారు.

మూసీకి పునరుజ్జీవం తేవాలంటే ముందుగా నీటిని శుద్ధి చేయాలన్నారు. మురికి కూపం లా ఉన్న మూసీని కేసీఆర్ ప్రభుత్వం సుందరీకరణ చేపట్టిందన్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఆరు గ్యారెంటీలపై పెద్ద ఎత్తున పోరాడు తామన్నారు. నగరంలో కాంగ్రెస్‌కు ఓట్లు వేయలేదు కాబట్టి కక్ష కట్టారన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, మాగంటి గోపినాథ్, ఎమ్మెల్సీ శంబీ.పూర్ రాజు, నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పోరేటర్లు శాంతి సాయిజన్ శేఖర్, బన్నాల గీత ప్రవీణ్, పన్నా దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్లు గండారపు శ్రీనివాస్‌రెడ్డి, కొత్త రామారావు, నాయ కులు శాయిజన్ శేఖర్, బన్నాల ప్రవీన్ ముది రాజ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



నాచారం ఎస్టిపిని ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలిస్తున్న మాజీ మంత్రి కెటిఆర్

# వరద కాలువలో వైద్యుడు గల్లంతు

### స్నానానికి వెళ్లి కొట్టుకుపోయిన వైద్యుడు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మెట్‌పల్లిలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య వృత్తి నిర్వహిస్తున్న వైద్యుడు వరద కాలువలో సరదగా స్నానానికి వెళ్లి గల్లంతైన సంఘటన మెట్‌పల్లి మండలంలోని విట్టంపేట గ్రామం వద్ద వదర కాలువలో ఆదివారం చోటు చేసుకుంది. మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి కథనం.. హన్మకొండకు చెందిన పాకంటి ఉదయ్‌కుమార్‌రెడ్డి (23) పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యునిగా పనిచేస్తున్నాడు. రాయికల్ మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యునిగా పని చేస్తున్న ప్రశాంత్‌కుమార్‌తో పాటు మెట్‌పల్లిలోని మరో ప్రైవేటు ఆసుపత్రి వైద్యుడు అశోక్‌రెడ్డి, యజమాని ఆత్మకూరి రాజు, లింగాల లిఖిత్‌రెడ్డిలు కలిసి రెండు కార్లలో ఆదివారం విందు చేసుకోవడానికి మెట్‌పల్లి మండలం మెట్లచిట్టాపూర్ వెళ్ళారు. అక్కడ విందు చేసుకొని తిరుగు ప్రయాణంలో విట్టంపేట వద్ద గల ఎస్సారెస్పీ వరద కాలువ ప్రాంతంలో ఆగి డాక్టర్ ఉదయ్ కుమార్‌రెడ్డి, మరో వైద్యుడు ప్రశాంత్ కుమార్‌లు స్నానం చేయడానికి వరద కాలువలో దూకారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఉదయ్ కుమార్‌రెడ్డి ఊపిరి ఆడక నీటిలో మునిగి కొట్టుకు పోయాడు. మరో వైద్యుడు ప్రశాంత్ కుమార్ కొద్ది దూరం కొట్టుకుపోయి బయటక వచ్చాడు. మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, సిఐ నిరంజన్‌రెడ్డి, ఎస్సై చిరంజీవిలు ఘటనాస్థలానికి చేరుకుని వరద కాలువ ప్రాంతంలో వివరాలు సేకరించారు.

# ఒబిసి ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లకు దేశవ్యాప్త ఉద్యమం

### జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), అక్టోబరు 27, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఓబిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌లు కల్పించాలని, విద్యా, ఉద్యోగ రంగాలలో ఉన్న క్రీమిలేయర్‌ను తక్షణమే ఎత్తివేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బిసి విద్యార్థులకు హాస్టల్స్ ఏర్పాటు చేయాలని వేలాది మందితో అసెంబ్లీపైన దాడి చేయడం జరిగిందని, ఈ సారి బిసిల డిమాండ్ల సాధన కోసం వేలాది మందితో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ ఓబిసి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. బిసిల అభివృద్ధి కోసం మరో స్వాతంత్ర్య ఉద్యమాన్ని చేపట్టాల్సి న అవసరం ఉందని, ఉద్యోగులు బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తే కేంద్ర ప్రభుత్వం దిగి వస్తుందని, ఇందుకు తన వద్ద ఒక ప్రణాళిక ఉందని దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని చెప్పారు. అన్ని రంగాలలో బిసి ఉద్యోగులు చాలా తక్కువగా ఉన్నారని, ఉన్నతస్థాయి పదవుల్లో ఇంకా తక్కువగా ఉన్నారని, ఇప్పటి వరకు సుప్రీంకోర్టుకు ఒక్క బిసి కూడా ప్రధాన న్యాయమూర్తి కూడా కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలని, బిసిలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ప్రైవేటు సంస్థలతో పోటి పనిచేస్తున్నారని ఆయన అభినందించారు. ఈ ఓబిసి ఉద్యోగుల అసోసియేషన్‌కు కేంద్ర ప్రభుత్వం తక్షణమే గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన అసోసియేషన్ అధ్యక్షుడు కె.అనిల్‌కుమార్, కార్యదర్శి శివకృష్ణ మాట్లాడతూ బిసి ఉద్యోగులు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని, క్రీమిలేయర్‌ను ఎత్తివేయాలని, తమ అసోసియేషన్‌ను కేంద్రం గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు ధర్మరాజు, విజయ్‌కుమార్, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో కె.అనిల్‌కుమార్, శివకృష్ణ తదితరులు

## ఇకపై అయ్యప్పభక్తులు విమానాల్లోనూ ఇరుముడి తీసుకెళ్లవచ్చు

### కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు

**న్యూఢిల్లీ, అక్టోబరు 27:** అయ్యప్ప దీక్షాసమయంలో స్వామి వారి దర్శనంకోసం విమానంలోప్రయాణించే భక్తులు ఇకపై ఇరుముడిని చెకిన్ బ్యాగేజిలో కాకుండా తమ వెంట తీసుకెళ్లవచ్చని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రావెమ్మోహన్‌నాయుడు తెలిపారు. ఇప్పటివరకూ భద్రతా కారణాల రీత్యా ఇరుముడిని వెంట తీసుకెళ్లేందుకు అనుమతించలేదు. అయితే భక్తుల ఇబ్బందులను పరిగణనలోనికి తీసుకుని వచ్చే ఏడాది జనవరి 20వ తేదీవరకూ ఈ నిబంధననుంచి మినహాయింపునిస్తున్నట్లు ఆయన తన సోషల్‌మీడియా ఖాతాలో పోస్టుచేసారు. ఆ తర్వాత మీడియా సమావే శంలో కూడా ఇదే అంశాన్ని స్పష్టం చేసారు.



## జన్వాడలో సోదాలు చేసి రాయదుర్గంలో రచ్చ సరికాదు: బిఆర్ఎస్ మాజీ మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 27:** జన్వాడ ఫామ్‌హౌస్ ఘటనపై బిఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌కు ఓరియన్ విల్లాస్‌కు సంబంధమేంటని ప్రశ్నించారు. పార్టీ జరిగిన ప్రదేశం వదిలేసి గేటెడ్ కమ్యూనిటీలో ఎలా తనిఖీలు నిర్వహిస్తారని మండిపడ్డారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సబితా ఇంద్రారెడ్డి తదితరులు మాట్లాడారు. కెటిఆర్ బావమరిది రాజ్ పాకాల జన్వాడలో సొంతిల్లు కట్టుకొని గృహ ప్రవేశం చేశారు. వారి కుటుంబ సభ్యులంతా అక్కడ కలుసుకున్నారని, పోలీసులు మాత్రం అక్కడ సీన్ మొత్తం మార్చారని ఆరోపించారు. కెటిఆర్ ఎదుగుదల ఓర్వలేకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని పేర్కొన్నారు. రాజకీయాల్లో విమర్శ, ప్రతి విమర్శలు ఉంటాయి కానీ వ్యక్తిగతమైన కక్ష/రాజకీయాల్లో మొదటిసారి చూస్తున్నామన్నారు. సెర్చ్ వారెంట్ లేకుండా బలవంతంగా ఇంట్లోకి వెళ్లడం ఏంటీ? కచ్చితంగా దీనిపై న్యాయ పోరాటం చేస్తామన్నారు. కాంగ్రెస్ నేతల స్కామ్‌లను ప్రశ్నిస్తున్నందుకే కెటిఆర్ బంధువులను రేవంత్‌రెడ్డి టార్గెట్ చేశారని ఆరోపించారు.

